www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -324 ఆదివారం 1 మార్చి 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

# బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు



23 మంది మృతి..



- కాకినాడ సూర్యశ్రీ ఫైర్‌వర్క్స్ కేంద్రంలో భారీ పేలుడు
- ఘటనా స్థలంలోనే 20 మంది దుర్మరణం
- పేలుడు ధాటికి పొలాల్లోకి ఎగిరిపడ్డ మృతదేహాలు
- ఐదు కిలోమీటర్ల మేర వినిపించిన భారీ శబ్దం
- తీవ్రతకు పక్క గ్రామంలోని స్కూల్ స్లాబ్ కు పగుళ్లు



కాకినాడలో జరిగిన ఘోర బాణసంచా పేలుడు ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ప్రమాదంలో గాయపడి కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ముఖ్యమంత్రి చంద్రబాబు పరామర్శించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించిన ఆయన, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన సీఎం.. మృతుల కుటుంబాలకు రూ. 20 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నట్లు ప్రకటించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా తన వంతుగా రూ. 2 లక్షల సాయం అందించిందని తెలిపారు.

మిగతా 2లో.

## సర్వైకల్ క్యాన్సర్‌పై సమరం..



**దేశవ్యాప్త హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ప్రారంభించిన ప్రధాని మోదీ**

**14 ఏళ్లు పైబడిన బాలికల కోసం దేశవ్యాప్త హెచ్‌పీవీ టీకా కార్యక్రమం ప్రారంభం**

**రాజస్థాన్‌లో పలు కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు శంకుస్థాపన**

అజ్మీర్ **ఫిబ్రవరి 28ప్రజావినికిడి,**

సర్వైకల్ క్యాన్సర్‌పై ప్రధాని నరేంద్ర మోదీ దేశవ్యాప్త పోరాటానికి శ్రీకారం చుట్టారు. మహిళల్లో క్యాన్సర్ మరణాలకు ప్రధాన కారణాల్లో ఒకటైన గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నిర్మూలించే లక్ష్యంతో 14 ఏళ్లు పైబడిన బాలికల కోసం రూపొందించిన హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని

మిగతా 2లో.

## ఆ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలి

**టీచర్ల జీతలు తగ్గించాలని సూచిస్తారా**

**విద్యారంగ అభ్యున్నతికి ఒక్క సిఫార్స్ ఏదీ**

**సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ బండి సంజయ్**



హైదరాబాద్, **ఫిబ్రవరి 28ప్రజావినికిడి,**

ఇటీవల సిఎం రేవంత్‌కు సమర్పించిన విద్యా కమిషన్ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. విద్యారంగ అభ్యున్నతి కోసం సిఫారసులేవని ప్రశ్నించారు. టీచర్ల జీతాలను తగ్గించాలని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. ఈ మేరకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యావేత్తలు లేని విద్యా కమిషన్ ఇదని విమర్శించారు.


## సిఎస్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన జి.సాయిప్రసాద్



అమరావతి **ఫిబ్రవరి 28ప్రజావినికిడి,**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జి.సాయి ప్రసాద్ శనివారం ఎపి సచివాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు సిఎస్ గా పని చేసిన కె.విజయానంద్ శనివారం పదవీ విరమణ చేస్తుండడంతో ఆయన నుండి సాయి ప్రసాద్ సిఎస్ గా బాధ్యతలు స్వీకరించారు. ముందుగా తిరుమల తిరుపతి దేవస్థానం మరియు విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానాల వేద పండితుల ఆశీర్వచనాల మధ్య ప్రత్యేక పూజా

మిగతా 2లో.



## యుద్ధం ముంగిట రెండు దేశాలు

**ఇరాన్ పై ఇజ్రాయెల్ దాడి..**

**భారీ పేలుళ్లతో దద్దరిల్లిన టెహ్రాన్..**

**ఖమేనీ కార్యాలయం సమీపంలోనే క్షిపణి దాడులు!**

**వీధులను కమ్మేసిన దట్టమైన పొగ**

**ప్రాణభయంతో రోడ్లపైకి పరుగులు తీసిన జనం**

ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలు శనివారం నాటికి పరాకాష్ఠకు చేరాయి. ఇరాన్ రాజధాని టెహ్రాన్ పై ఇజ్రాయెల్ వాయుసేన 'ముందస్తు దాడులు' చేసింది. దీంతో నగరం అతలాకుతలమైంది. వరుస పేలుళ్ల ధాటికి టెహ్రాన్ వీధులు దట్టమైన నల్లటి పొగతో నిండిపోయాయి. అంతర్జాతీయ మీడియా నివేదికల ప్రకారం.

మిగతా 2లో.

## శుభపరిణామం

**: రేవంత్ రెడ్డి నిర్ణయంపై హరీశ్ రావు ప్రశంసలు**

**శారదాపీఠంకు కేటాయించిన భూములు పీఠానికే చెందేలా సీఎం ఆదేశాలు**

**రేవంత్ రెడ్డికి అమ్మారు ఇప్పటికైనా సరైన బుద్ధి ప్రసాదించారన్న హరీశ్ రావు**



హైదరాబాద్,
**ఫిబ్రవరి 28ప్రజావినికిడి,**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఒక నిర్ణయంపై బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు హర్షం వ్యక్తం చేశారు. కోకాపేటలోని శారదాపీఠంకు కేటాయించిన భూములను తిరిగి పీఠానికే కొనసాగించాలని ఆదేశాలు ఇవ్వడంపై హరీశ్ రావు స్పందించారు. ముఖ్యమంత్రి ఆదేశాలు శుభపరిణామమని అన్నారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు.కోకాపేటలో శారదా పీఠం భూములను జలమండలికి కేటాయించిన నిర్ణయాన్ని రద్దు చేయడం రాజ శ్యామలాదేవి అమ్మవారి కృపతో జరిగిన ధర్మ విజయమని, ఇది భక్తుల విజయమని పేర్కొన్నారు. ఆ అమ్మవారు ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సరైన బుద్ధి ప్రసాదించారని అన్నారు.

## పామాయిల్ రైతులకు శుభవార్త

**టన్నుకు 21546-లకు చేరుకున్న గెలల ధర**

**15024 మంది రైతులకు రూ. 2 కోట్ల మేర అదనపు లబ్ది**

**పామ్ సాగును లాభసాటిగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం**

**ఆయిల్ ఫెడ్ ఫాక్టరీలలో ఆధునిక యంత్రాల ఏర్పాటు**

**మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి**



## 99 రోజుల యాక్షన్ ప్లాన్



**ప్రతి ఎన్నికల్లోనూ ప్రజలు అండగా ఉన్నారు**

**పారిశ్రామికీకరణలో తెలంగాణ ఆదర్శం కావాలి**

**ప్రతి ప్రభుత్వ ఆఫీస్‌కు సొంత భవనం ఉండాల్సిందే**

**పాత పద్దతి నుంచి..సాంకేతికంగా అప్‌డేట్ కావాల్సిందే**

**ఆన్‌లైన్ విధానంలో అన్ని పనులు జరిగేలా చూడాలి**

**నిర్ణీత సమయంలో ఫైళ్లు క్లీయర్ చేయాల్సిందే**

**99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై అధికారులతో చర్చ**

**ఫ్యూచర్ సిటీపై దృష్టి పెట్టి పనిచేయండి**

**అధికారులకు దిశానిర్దేశం చేసిన సిఎం రేవంత్**




# బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు

కాకినాడ, **ఫిబ్రవరి 28ప్రజావినికిడి,**

కాకినాడ జిల్లా వేట్లపాలెంలో జరిగిన బాణసంచా పేలుడు ఘటనలో మృతుల సంఖ్య 23కు చేరింది. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. మరో 9మంది తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు.అయితే, వేట్లపాలెంలో బాణసంచా ప్రమాద స్థలిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వాహనంలో వేట్లపాలెం చేరుకున్నారు. బాణసంచా పేలుడు బాధిత కుటుంబాలను పరామర్శించారు. పేలుడు ఘటనపై సీఎం చంద్రబాబు ఆరా తీశారు. పేలుడు ఘటన తీరును అధికారులు సీఎంకి వివరించారు. ఈ ఘటనపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఈ ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రూ.20 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పేలుడులో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన సీఎం చంద్రబాబు, బాధితులకు అవసరమైన అన్ని సహాయాలు అందిస్తామని మాటిచ్చారు. అలాగే మృతుల కుటుంబాల పిల్లల విద్య బాధ్యతను పూర్తిగా ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. వారి చదువు పూర్తయ్యే వరకు అవసరమైన అన్ని ఖర్చులనూ భరిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు ఎంత ఖర్చయినా మెరుగైన వైద్యం అందిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. వైద్య సేవల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ ఘటనలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. ఆర్డీవో, డీఎస్పీ, అగ్నిమాపక శాఖాధికారి, కార్మిక శాఖ అధికారులను సస్పెండ్ చేసినట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. బాధ్యతల నిర్వహణలో విఫలమైన వారిపై మరింత కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ ప్రమాదానికి కారణమైన బాణసంచా వ్యాపారులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. వారి ఆస్తులను జప్తు చేసి బాధితులకు అందజేస్తామని తెలిపారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు. గత ఏడాది కొమరపాలెంలో జరిగిన బాణసంచా పేలుడు ఘటన తర్వాత ప్రభుత్వం ఒక ప్రత్యేక పాలసీ రూపొందించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఆ పాలసీని పూర్తిగా అమలు చేసి భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. బాణసంచా తయారీ కేంద్రాల్లో భద్రతా ప్రమాణాలను కఠినంగా అమలు చేయాలని అధికారులకు ఆదేశించారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయం అందించడమే కాకుండా, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. బాధితుల పట్ల ప్రభుత్వం పూర్తి బాధ్యతతో వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు.సిఎం వెంట హోంమంత్రి అనిత, బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ఉన్నారు.

### బాణాసంచా ప్రమాద ఘటనపై ప్రధాని దిగ్భ్రాంతి

**మృతులు కుటుంబాలకు 2లక్షల పరిహారం ప్రకటన**



కాకినాడ జిల్లా వేట్లపాలెంలో బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన చాలా బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50,000 పరిహారం ప్రకటించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.

### వేట్లపాలెం ఘటనపై డిప్యూటి సిఎం దిగ్భ్రాంతి

**బాధితులకు పూర్తి అండగా ఉంటామని ప్రకటన**

కాకినాడ జిల్లాలో ఓ బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడులో 23 మంది మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ ఘటన సమయంలో 30 మంది కార్మికులు బాణసంచా కేంద్రంలో ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. అయితే ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని అన్నారు. ఈ మేరకు ఓ ప్రకటన ఆయన విడుదల చేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని పవన్ కళ్యాణ్ భరోసా కల్పించారు. ఈ దురదృష్టకర ఘటన గురించి తెలియగానే కాకినాడ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఘటన వివరాలు తెలుసుకున్నానని అన్నారు. కాకినాడ కలెక్టర్, ఎస్పీ ఘటన స్థలంలో ఉండి పరిస్థితిని, సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని చెప్పుకొచ్చారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం కాకినాడకు తరలించే ఏర్పాట్లు చేశారని తెలిపారు. బాణాసంచా తయారీ పరిశ్రమ నుంచి ఇంకా పేలుళ్లు వస్తున్నాయని అధికారులు తెలిపారన్నారు. ఈ పేలుళ్లకు కారణాలపై విచారణ చేస్తున్నామని అన్నారు. బాణాసంచా పరిశ్రమలపై అధికారులు ఎప్పటికప్పుడు నిఘా ఉంచి భద్రత చర్యలను తనిఖీ చేయాలని జిల్లా అధికారులను ఆదేశించినట్లు పవన్ కళ్యాణ్ తెలిపారు. పరిసర గ్రామాలకు పొగ అలుముకున్న క్రమంలో ఆయా గ్రామాల ప్రజలకు ధైర్యం చెప్పి, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. మంత్రి కందుల దుర్గేశ్, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌లను ఘటన స్థలానికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టాలని దిశానిర్దేశర చేశానని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.



### పేలుడు ఘటనపై జగన్ దిగ్భ్రాంతి

**మృతుల కుటుంబాలకు అండగా నిలవాలని ప్రభుత్వానికి సూచన**

కాకినాడ జిల్లా వేట్లపాలెం బాణాసంచా తయారీ కేంద్రంలో చోటుచేసుకున్న భారీ పేలుడు ఘటనపై వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ స్పందించారు. ఈ ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా తన విచారాన్ని తెలియజేశారు.

ప్రమాదంలో కార్మికులు మృతి చెందడం తనను తీవ్రంగా కలచివేసిందని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఇటువంటి విషాద సమయంలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అలాగే, ఈ ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తగిన నష్టపరిహారం ప్రకటించాలని జగన్ డిమాండ్ చేశారు. పేలుడు ధాటికి గాయపడిన వారికి వెంటనే మెరుగైన వైద్య సహాయం అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు.

# పామాయిల్ రైతులకు శుభవార్త

**టన్నుకు 21546-లకు చేరుకున్న గెలల ధర**

**15024 మంది రైతులకు రూ. 2 కోట్ల మేర అదనపు లబ్ది**

**పామ్ సాగును లాభసాటిగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం**

**ఆయిల్ ఫెడ్ ఫాక్టరీలలో ఆధునిక యంత్రాల ఏర్పాటు**

**మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి**



హైదరాబాద్, **ఫిబ్రవరి 28ప్రజావినికిడి,**లంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదని, రాష్ట్రంలో పంట మార్పిడి ఆవశ్యకత మరియు వంట నూనెలను డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని ఆయిల్ పామ్ సాగును రాష్ట్రంలో పెద్ద ఎత్తున్న చేపట్టడానికి ప్రభుత్వం నిర్ణయించిందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలియజేసారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటికి టన్నుకి ఆయిల్ పామ్ గెలల ధర రూ12534 /- ఉండగా ఈ నెల ఆయిల్ పామ్ గెలల ధర రూ21546/- పెరగడం తో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. పెరుగుతున్న ధరలను దృష్టిలో ఉంచుకొని రైతులు ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలని మంత్రివర్యులు పేర్కొన్నారు. ఆయిల్ పామ్ రైతులకు అధిక ధరలను అందించి ఆయిల్ పామ్ సాగును లాభ సాటిగా చేయటమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి పేర్కొన్నారు. ఆయిల్ ఫెడ్ వారి ప్రోసెసింగ్ మిల్లులలో నూనె రికవరీ శాతం మరియు ముడి పామాయిల్ అమ్మకం ధరల ఆధారంగా ప్రతి నెల ఆయిల్ పామ్ గెలల ధర నిర్ణయించడం జరుగుతుంది. అయితే తెలంగాణ ఆయిల్ ఫెడ్ ద్వారా నడపబడుతున్న అప్పరావ్ పేట మరియు అశ్వరావుపేటలోని ఆయిల్ పామ్ కర్మాగారాలలో నూతన టెక్నాలజీతో కొత్త యంత్రాలు ఏర్పాటు చేయడం మరియు ఉన్న యంత్రాలను అధునికరించడం వల్ల ఆయిల్ పామ్ గెలల నుండి వచ్చే నూనె రికవరీ శాతం టన్నుకు 20.01 శాతముకు పెరగడం వల్ల టన్నుకు ఆయిల్ పామ్ గెలల ధర పెరుగుదలతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని మంత్రివర్యులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నిర్ణయించబడిన ఆయిల్ పామ్ గెలల ధరను ఆంధ్రప్రదేశ్ లో కూడా ఇవ్వాల్సిరావడంతో అక్కడ పామ్ ఆయిల్ రైతులకు కూడా ప్రయోజనం చేకూరుతున్నదని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 1992-93 నుంచి ఇప్పటి వరకు 2.90 లక్షల ఎకరాలను ఆయిల్ పామ్ సాగులోకి తీసుకురావడం జరిగిందని, ఈ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి 1,07,400 ఎకరాలలో 33500 మంది రైతులు ఆయిల్ పామ్ సాగు చేపట్టరని 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఆయిల్ పామ్ సాగు కోసం 456 కోట్లు కేటాయించినట్లు మంత్రి పేర్కొన్నారు. వచ్చే సంవత్సరంలో మరో రెండు లక్షల ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేపట్టేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని పేర్కొన్నారు. ప్రస్తుతం 68,600 ఎకరాల నుండి ఆయిల్ పామ్ గెలల ఉత్పత్తి జరుగుతున్నదని అన్నారు. రైతులను ఆయిల్ పామ్ సాగు వైపు ప్రోత్సహించెందుకు ఏకరాకు రూ 50918/- రాయితిని నాలుగు సంవత్సరాల కాలానికి ఇవ్వడం జరుగుతున్నదని, దీర్ఘకాలిక లాభాల నుండి ఆయిల్ పామ్ సాగు కోసం రైతులు పెద్ద ఎత్తున ఆయిల్ పామ్ సాగు చేయడానికి ముందుకు రావాలని మంత్రి కోరారు.

# సర్వైకల్ క్యాన్సర్‌పై సమరం..

**మొదటిపేజీ తరువాయి**

రాజస్థాన్‌లోని అజ్మీర్ నుంచి లాంఛనంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాని సమక్షంలో పలువురు పాఠశాల విద్యార్థినులకు టీకాలు వేశారు. అనంతరం మోదీ వారితో ముచ్చటించారు. ఈ బృహత్తర కార్యక్రమం ద్వారా దేశవ్యాప్తంగా లక్షలాది మంది బాలికలకు భవిష్యత్తులో క్యాన్సర్ ముప్పు నుంచి రక్షణ లభిస్తుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది. నివారణ ఆరోగ్య సంరక్షణకు తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు ఈ కార్యక్రమం నిదర్శనమని పేర్కొంది.రాజస్థాన్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో కూడా పాల్గొన్నారు. కిషన్‌గఢ్ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ, గవర్నర్ స్వాగతం పలికారు. ఈ పర్యటనలో జైపూర్-బండికుయ్ ఎక్స్‌ప్రెస్‌వే, అమృత్‌సర్-జామ్‌నగర్ ఎకనామిక్ కారిడార్‌లోని ఓ భాగాన్ని ఆయన ప్రారంభించారు. అలాగే జోధ్‌పూర్‌లో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు నిర్మించనున్న నాలుగు లేన్ల ఎలివేటెడ్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు.వీటితో పాటు 'ప్రతి ఇంటికి నీరు' పథకంలో భాగంగా తాగునీటి ప్రాజెక్టులకు, పునరుత్పాదక ఇంధన రంగంలో భాగంగా విద్యుత్ సరఫరా వ్యవస్థ, గ్రిడ్ సబ్-స్టేషన్లకు కూడా ఆయన శంకుస్థాపనలు చేశారు. రాష్ట్రంలో 'రోజ్‌గార్ ఉత్సవ్' కింద కొత్తగా ఎంపికైన 21,800 మందికి పైగా అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. మహిళల ఆరోగ్యం, మౌలిక సదుపాయాల విస్తరణ, ఉపాధి కల్పన లక్ష్యంగా ప్రధాని రాజస్థాన్ పర్యటన సాగింది.

# యుద్ధం ముంగిట రెండు దేశాలు

**మొదటిపేజీ తరువాయి**

ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ కార్యాలయానికి సమీపంలోనే ఈ పేలుళ్లు సంభవించినట్లు తెలుస్తోంది. నగరవ్యాప్తంగా భారీ శబ్దాలు వినిపించడంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఏం జరుగుతోందో తెలియక జనం తమ వాహనాల్లో ఇళ్లు వదిలి సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీస్తున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.ఈ దాడులతో పశ్చిమాసియాలో యుద్ధం మరింత ముదిరే అవకాశం కనిపిస్తోంది. ఇజ్రాయెల్ దాడులకు ప్రతిస్పందనగా ఇరాన్ ఎలాంటి చర్యలు తీసుకుంటుందోనని ప్రపంచ దేశాలు ఉత్కంఠగా గమనిస్తున్నాయి. ఇప్పటికే అమెరికా సహా పలు దేశాలు సంయమనం పాటించాలని కోరుతున్నప్పటికీ, ఇరు దేశాల మధ్య ఘర్షణ సద్దుమణిగేలా కనిపించడం లేదు. టెహ్రాన్‌లో ప్రస్తుతం అప్రకటిత ఎమర్జెన్సీ వాతావరణం నెలకొంది.

# ఆ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలి

శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. అర్బన్ నక్సలైట్ ఆధ్వర్యంలో వేసిన కమిషన్‌కు విలువేముందని నిలదీశారు. విద్యాశాఖకు మంత్రి లేరనే విషయాన్ని కూడా గుర్తించని కమిషన్ ఎందుకని బండి సంజయ్ ప్రశ్నల వర్షం కురిపించారు. చాక్ పీసులకు పైసల్లేక, స్కావెంజర్లు లేక స్కూళ్లు అల్లాడుతుంటే పరిష్కార మార్గాలు చూపరా..? అని ఫైర్ అయ్యారు. కనీస ఉత్తీర్ణత మార్కులను 35 నుంచి 45కు పెంచడం దుర్మార్గమని అన్నారు. పేద విద్యార్థులు స్కూల్ స్థాయిలోనే ఫెయిలై ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలతో, విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలను తీసుకోకుండా రూపొందించిన ఏకపక్ష నివేదిక ఇదని ధ్వజమెత్తారు.ఉపాధ్యాయులను విద్యా కమిషన్ అవమానించిందని బండి సంజయ్ మండిపడ్డారు. స్థానిక పరిస్థితులను పట్టించుకోకుండా విదేశాల్లో తిరిగి నివేదిక ఇస్తే ఒరిగేదేముంది..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఉపాధ్యాయులారా...మీకు అండగా బీజేపీ ఉంటుందని భరోసా కల్పించారు. ఇళ్ల కూల్చివేతలో రేవంత్‌రెడ్డికి గిన్నిస్ రికార్డు ఖాయమని ఎద్దేవా చేశారు. మావోయిస్టుల విషయంలో రేవంత్‌రెడ్డిది ద్వంద్వ వైఖరి అని ఆగ్రహించారు. అర్బన్ నక్సలైట్లను కమిటీల్లో వేస్తారని... లొంగిపోయిన మాజీలను ప్రోత్సహిస్తున్నారని బండి సంజయ్ దుయ్యబట్టారు.

## సిఎస్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన జి.సాయిప్రసాద్

**మొదటిపేజీ తరువాయి**

కార్యక్రమం అనంతరం ఉ.11.33 గం.లకు సిఎస్ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఈసందర్భంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు ఎస్.ఎస్.రావత్, యం.టి.కృష్ణబాబు, ఎక్స్ అఫిషియో స్పషల్ సిఎస్ బి.రాజశేఖర్ తదితర ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు,ముఖ్య కార్యదర్శులు శ్యామల రావు,ముఖేశ్ కుమార్ మీనా,కాంతిలాల్ దండే తదితర ముఖ్య కార్యదర్శులు, ఎస్.సత్యనారాయణ,ఎంఎం నాయక్,ప్రతిభాదేవి తదితర కార్యదర్శులు, వివిధ శాఖాధిపతులు,రాష్ట్ర సచివాలయం సహా వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిథులు సిఎస్ కు పుష్పగుచ్ఛాలు అందించి శుభా కాంక్షలు తెలిపారు. అలాగే రాష్ట్ర 20 సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్ సహా వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు శుభాకాంక్షలు తెలిపారు.ఇంకా వివిధ శాఖల అధికారులు,ఉద్యోగులు సిఎస్ సాయి ప్రసాద్ కు శుభా కాంక్షలు తెలిపారు.1991 ఐఏఎస్ బ్యాచ్ ఎపి క్యాడర్ కు చెందిన సాయి ప్రసాద్ ఎంటెక్ పట్టభద్రులు కాగా 1991 సెప్టెంబరు 15న ఐఏఎస్ కు ఎంపికై 1992 జూన్ నుండి 1993 మే వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వరంగల్ అసిస్టెంట్ కలక్టర్ గా పని చేశారు.అనంతరం 1993 సెప్టెంబరు నుండి 1995 ఏప్రిల్ వరకు పాడేరు అసిస్టెంట్ కలక్టర్ గా,1995 ఆగస్టు నుండి 1997 మార్చి వరకు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ గా పని చేశారు. అనంతరం 1997 మే నుండి 1998 ఆగస్టు వరకు కడప జాయింట్ కలక్టర్ గా,2000 జూలై నుండి 2003 జూన్ వరకూ కర్నూల్ కలక్టర్ గా, 2003 జూన్ నుండి 2003 అక్టోబరు వరకు చిత్తూరు జిల్లా కలక్టర్ గాప పనిచేశారు.2003 అక్టోబరు నుండి 2004 ఆగస్టు వరకు ఎపి ట్రాన్సుకో జెఎండిగా,2004 ఆగస్టు నుండి 2006 మే వరకు ఇపిడిపిసిఎల్ సిఎండిగా, 2006 మే నుండి 2010 ఫిబ్రవరి వరకు ఎపి సిపిడిసిఎల్ సిఎండిగా పని చేశారు.2010 ఫిబ్రవరి నుండి 2011 అక్టోబరు వరకు ఎపి హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ గా పని చేశారు.

# 99 రోజుల యాక్షన్ ప్లాన్

హైదరాబాద్, **ఫిబ్రవరి 28ప్రజావినికిడి,**సీఎం రేవంత్‌రెడ్డి శనివారం సచివాలయంలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై సమావేశంలో అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. మార్చి నుంచి జూన్ వరకు 99 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ అధికారులు పాల్గొన్నారు. మార్చి 4 న జరిగే కలెక్టర్ల సమావేశంలో అందరి పని తీరుపైన మాట్లాడుతానని అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పేరు తో 99 రోజుల కార్యాచరణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం కోసం ప్రత్యేక లోగో తయారు చేస్తున్నాం..కేంద్రం ఏర్పాటు చేసిన ఏ ఐ సమావేశం నిర్వహణ పైన కొన్ని విమర్శలు వచ్చాయి..కానీ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ అందరి దృష్టిని ఆకర్షించిందన్నారు. ప్రణాళికా బద్ధంగా జీహెచ్ ఎం సీ ని మూడు కార్పొరేషన్ లు గా విభజించాం..కోర్ అర్బన్ రీజియన్ లో చేపట్టాల్సిన కార్యాచరణ పైన అధికారులు దృష్టి పెట్టాలి..ఫ్యూర్ అర్బన్ రీజియన్ 10 వేల చదరపు కిలో మీటర్ల పరిధిలో విస్తరించి ఉంది..ఇక్కడ మాన్యుఫాక్చరింగ్ రంగం విస్తరించాలి. పారిశ్రామికీకరణ లో తెలంగాణ దేశానికి ఆదర్శంగా ఉండాలని అంటూ.. దీనిపైన అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సేవా రంగంలో వస్తున్న పెను మార్పులు గమనంలోకి తీసుకోవాలి..శాఖలపైన ప్రతి ఒక్కరికి సంపూర్ణ అవగాహన ఉండాలి.. శాఖలల్లో పనిచేస్తున్న ఉద్యోగులు,అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జాబితా సిద్ధం చేయాలి..ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండడానికి వీలు లేదు.. ప్రతి శాఖకు సొంత భవనం ఉండాలి..బడ్జెట్ ప్రతిపాదన లో వీటిని చేర్చాలి. కేంద్ర ప్రాయోజిత పథకాల పైన ప్రతి శాఖ దృష్టి పెట్టాలి..అధికారులు అప్రమత్తం గా ఉండాలి సర్వీస్ సెక్టార్ ను పూర్తి గా ప్రక్షాళన చేయాలి..ఆన్‌లైన్ విధానంలో అన్ని పనులు జరిగేలా చూడాలని సూచించారు. ఫైల్ విధానం ఉండాలి..నిర్ణీత సమయంలో ఫైల్ క్లియర్ కావాల్సిందే. వివిధ కంపెనీ లతో చేసుకున్న ఒప్పందాలు ,పెట్టుబడులు గ్రౌండ్ కావాలి..




పాత కాలం సర్వర్ లను అప్డేట్ చేసుకోవాలి..

సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేయాలి..ఇందులో సాంకేతికత ను వినియోగించుకోవాలి నిజమైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందాలి. 30 వేల ఎకరాల్లో నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ పైన దృష్టి పెట్టాలి..ఫ్యూచర్ సిటీ దేశ ఆర్థిక స్థితిని ని మార్చబోతోంది..మూసీ నది పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నాం ..ఇక్కడ వచ్చే మార్పులను ప్రజలకు వివరించాలి.డిజిటల్ గవర్నెన్స్ పైన దృష్టి పెట్టాలి..నాణ్యమైన విద్య ను అందించడం పైన దృష్టి సారించాలి..వంద నియోజకవర్గాలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభించుకోబోతున్నాం .. ప్రభుత్వ విద్యను ప్రక్షాళన చేస్తాం..ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్య సేవలు మెరుగుపడాలి..ప్రాంతాల వారీగా మెడికల్ డేటా తయారు చేయాలి.ప్రతి సెక్రటరీ తమ శాఖ లల్లో బెస్ట్ ప్రోగ్రామ్ ను డిజైన్ చేసుకోవాలి.. మార్చి 6 నుంచి 99 రోజుల ప్రణాళిక జూన్ 12 వరకు జరగబోతుంది.. జూన్ 2 వరకు ప్రతి ఆఫీస్ పరిశుభ్రంగా కావాల్సిందే.. జూన్ 2 తెలంగాణ కు పండుగ..పండుగ ను అంతా ఘనంగా జరుపుకోవాలి. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రతి అధికారి ఈ కార్యక్రమం లో పాల్గొనాలి..మినహాయింపు లు ఉండవు

శాఖ ల మధ్య సమన్వయం ఉండాలి.. ప్రతి ఎన్నికలో ప్రజలు నాకు కావాల్సిన బలాన్ని ఇచ్చారు.. ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మనం ప్రజలకు మంచి చేయాల్సి ఉందని సిఎం రేవంత్ సూచించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
ఆదివారం 1 మార్చి 2026

# బిజెపి ఇప్పటికైనా మత రాజకీయాలు మానాలి..

**టిపిసిసి సెక్రెటరీ ఎం.ఆర్ శ్రీనివాసరావు..**

**హిందుత్వం పేరుతో అధికారంలోకి రావడం తప్ప అభివృద్ధి శూన్యం..**

**ఎన్నికల ముందే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి పాదయాత్ర గుర్తుకు వస్తుందా.?**

**ప్రజల సమస్యలను ఏరోజు పట్టించుకోరు కానీ పాదయాత్ర లో సమస్యలు అడిగి తెలుసుకోవటం ఎందుకు.?**

**రాష్ట్రానికి కేంద్ర నిధులు తీసుకురావడంలో బిజెపి ఎంపీలు పూర్తిగా విఫలం..**

**కేంద్రంలో బిజెపి ప్రభుత్వం లేనప్పుడు కూడా అభివృద్ధి బాగా జరిగింది..**

**టాక్స్ ల రూపంలో సామాన్య ప్రజలను దోచుకుంటున్న బీజేపీ**





**ప్రజావినికిడి (సికింద్రాబాద్):**
సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో రాజకీయ వేడి రోజురోజుకు పెరుగుతోంది. సికింద్రాబాద్ ఎంపీ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పై టిపిసిసి సెక్రెటరీ ఎమ్ ఆర్ శ్రీనివాసరావు ఘాటు విమర్శలు గుప్పించారు.
"ఎన్నికలు దగ్గర పడితేనే ప్రజల సమస్యలు గుర్తుకు వస్తాయా.? ఇన్ని సంవత్సరాల పాటు నియోజకవర్గంలోని సమస్యలను ఎప్పుడైనా పట్టించుకున్నారా.?" అని ప్రశ్నించారు. కేంద్రంలో మంత్రి పదవి దక్కినా, తెలంగాణకు అవసరమైన నిధులు తీసుకురావడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. తెలంగాణ ప్రజలను హిందుత్వం పేరుతో మభ్యపెట్టి ఎంపీ సీట్లు గెలుస్తున్నారు తప్ప తెలంగాణ ప్రజలకు మీరు చేసింది శూన్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు.మీరు ఎంపీగా గెలవడానికి
మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్,మాజీ మంత్రి కేటీఆర్ ల పుణ్యమే.వాళ్ల రాజకీయ పరిస్థితుల కారణంగానే కిషన్ రెడ్డి ఈ స్థాయికి చేరుకున్నారని, వ్యక్తిగత కృషి వల్ల కాదని వ్యాఖ్యానించారు. నియోజకవర్గ అభివృద్ధి చేయకపోవడంతో ఎమ్మెల్యేగా మిమ్ములను అంబర్పేట ప్రజలు తిరస్కరించిన విషయం రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు.
మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ పాదయాత్రలు చేయడం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమేనని విమర్శించారు.మీ బిజెపి కార్యకర్తలకే మీరు ఏనాడు ఉపయోగపడలేదని మీ కార్యకర్తలే బహిరంగంగా ఎన్నోసార్లు ఈ విషయం తీసుకురావడం జరిగిందన్నారు. మీలాంటి నాయకుడు అధికారంలో ఉండి కూడా ప్రజలకు ఏమి ఉపయోగం అని ప్రశ్నించారు. తెలంగాణతోపాటు గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధిపై బీజేపీ ఎంపీలు, మంత్రులు చూపిన పనితీరు శూన్యమని ఆయన అన్నారు. ఇదంతా ఎందుకు సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఉన్న సమస్యలపై ఒక్కరోజైనా ఎంపీగా మీరు స్పందించారా.? ప్రజలు మీ దగ్గరికి తీసుకువస్తున్న సమస్యలు ఎన్ని తీర్చారు.? స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్నారా.? మీకంటే ముందు ఉన్న మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ సమస్యల పరిష్కారంలో చాలా బెటర్ అని అన్నారు. ఇప్పటికైనా ప్రజా సమస్యలపై మీడియా స్పష్టమైన సమాధానాలు కోరాలని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.
మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ పాదయాత్రలు చేయడం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమేనని విమర్శించారు. సొంత పార్టీ కార్యకర్తలకే ఉపయోగపడని నాయకుడు, ప్రజలకు ఏమి చేయగలడు.? అని ప్రశ్నించారు. గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధిపై బీజేపీ ఎంపీలు,మాజీ కార్పొరేటర్లు చూపిన పనితీరు శూన్యమని ఆయన అన్నారు.
మీడియా కూడా వాస్తవాలను వెలుగులోకి తేవాలని, ప్రజా సమస్యలపై స్పష్టమైన సమాధానాలు కోరాలని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ప్రజలు కూడా ఎన్నికల ముందు హడావుడి చేసే ఇలాంటి నాయకులను అస్సలు నమ్మకూడదన్నారు"అభివృద్ధి మాటల్లో కాదు, కార్యరూపంలో కనిపించాలి" అని స్పష్టం చేశారు.
సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ నాయకుడు ఎం ఆర్ శ్రీనివాసరావు విమర్శలపై ఎలా స్పందిస్తారో, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఏమి తీర్పు ఇస్తారో వేచి చూడాలి.

## షాద్ నగర్ చౌరస్తా రోడ్డు ప్రమాదంలో మరణించిన వారికి కొవ్వొత్తులతో ఘన నివాళి.



**ప్రజావినికిడి,(షాద్ నగర్);**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని చౌరస్తా రోడ్డు ప్రమాదంలో మరణించిన వారికి ప్రజా సంఘాలు బీసీ సేన ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ఘన నివాళులర్పించారు ఇప్పటి వరకూ 62మంది మరణించారు. 103 మంది క్షతగాత్రులుగా మారారని ఆ కుటుంబాల్లో ప్రమాదాలు తీవ్ర విషాదాన్ని నింపాయని మరో ప్రమాదం జరగకుండా మరో ప్రాణం పోకుండా ప్రభుత్వం వెంటనే చౌరస్తా విస్తరణ ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఆర్ఎన్.రాము జాతీయ బీసీ జనసేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప,మేకల వెంకటేష్ ప్రవంతి రాజు,నర్సింలు రాములు రవికుమార్ గౌడ్ ప్రజా సంఘాల నాయకులు టీజీ.శ్రీనివాస్,అర్జునప్ప రవీంద్రనాథ్,తిరుమలయ్య,మందారం నర్సింలు,గొర్లరాము తదితరులు పాల్గొన్నారు.

# పేదల కలలు సకారం

**కౌన్సిలర్ అనిత రఘునాథ్ యాదవ్,డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం షాద్ నగర్ మున్సిపాలిటీ లో గల సోలిపూర్ గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను శనివారం మున్సిపల్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా జే. మరియమ్మ,బి.మంజుల కు ఉచితంగా ఇండ్ల పత్రాలు అధికారులు అందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక 22వ వార్డు కౌన్సిలర్ అనిత రఘునాథ్ యాదవ్,చీపిరి రవి యాదవ్, యన్.సంతోష్ యాదవ్,డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు, తదితరులు పాల్గొని లబ్ధిదారులను అభినందించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా పేదలకు గృహ వసతి కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు.లబ్ధిదారులు, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు,సంబంధిత అధికారులకు కౌన్సిలర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రొ.డి కరుణాసాగర్ కు సర్ సివి రామన్ ఎక్స్ లెన్స్ అవార్డు 2026 ప్రధానం




**ప్రజావినికిడి, (హైదరాబాద్):** విజ్ఞానమే నా మతం, జీవితాంతం దానినే ఆరాధిస్తానని చెప్పిన విజ్ఞాన ఘని సర్ సివి రామన్ అని, జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ మాజీ రిజిస్టర్ భౌతిక శాస్త్ర సీనియర్ ప్రొఫెసర్ వై సి వేణుధర్ అన్నారు. తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో శనివారం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ సైఫాబాద్ ఆడిటోరియంలో భారతరత్న, నోబుల్ బహుమతి గ్రహీత సర్ సివి రామన్ భౌతిక శాస్త్రంలో సాధించిన కృషిని సివి రామన్ ఎఫెక్ట్ను ప్రపంచమంతా గుర్తుపెట్టుకుంటారని అన్నారు.
భారత గడ్డపై చదువుకొని తలమానికమైన పరిశోధనలు జరిపి సైన్స్ లో దేశ శక్తి, సామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పిన మేధావి సివి రామన్ అని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అప్పారావు అన్నారు.
తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ స్వాగతం ఉపన్యాసం చేస్తూ ప్రతి సంవత్సరం జాతీయ విజ్ఞాన దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్రం నుంచి భౌతిక శాస్త్రంలో ఒక్కరికి ఇచ్చే ఈ అవార్డును గత 35 సంవత్సరాలుగా భౌతిక శాస్త్ర రంగంలో అపారమైన సేవలు అందించి ఎన్నో ప్రశంసలను అందుకుని యూనివర్సిటీలో సీనియర్ ఫిజిక్స్ ప్రొఫెసర్ గా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ సైఫాబాద్ ప్రిన్సిపాల్ గా సేవలందిస్తున్న ప్రొఫెసర్ డి. కరుణాసాగర్ కు సర్ సివి రామన్ ఎక్సలెంట్ అవార్డు 2026 కు ఎంపిక చేసామని తెలిపారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ కరుణాసాగర్ మాట్లాడుతూ,ఈ అవార్డు ద్వారా నా భుజాలపై ఎంతో భారం పెరిగిందని విద్యార్థుల భవిష్యత్తుకు అభివృద్ధికి నిరంతరం కృషిచేసి వారు ఉన్నత శిఖరాలకు ఎదిగేలా కృషి చేస్తానని తెలిపారు.
ఈ సందర్భంగా తెలంగాణ జోనల్ కోఆర్డినేటర్ ఆఫ్ సైన్స్ ప్రొఫెసర్ బి ఎన్ రెడ్డి,కాకతీయ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆర్.సాయన్న, ఉస్మానియా యూనివర్సిటీ మాజీ ఫిజిక్స్ అధిపతి ప్రొఫెసర్ జె.శివకుమార్, ప్రొఫెసర్ పి. రమ,ఉస్మానియా యూనివర్సిటీ అడ్మిషన్స్ జాయిన్ డైరెక్టర్ డాక్టర్ మహమ్మద్ అలీ, తెలంగాణ హైకోర్టు సీనియర్ న్యాయవాది మహమ్మద్ అత్తర్ షరీఫ్,డాక్టర్ సాధన తదితరులు పాల్గొని ప్రొఫెసర్ కరుణాసాగర్ కు శాలువా పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సాధన,టిసిసి కోఆర్డినేటర్లు జి వేణుగోపాల్, బిచ్చుకారి సూర్య పాల్గొని ప్రసంగించారు.
తరువాత డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ ఈ సందర్భంగా ప్రొఫెసర్ డి కరుణాసాగర్ కు సర్ సివి రామన్ ఎక్సెన్స్ అవార్డు 2026 ను శాలువా, పూలమాల,ప్రశంసా పత్రం, జ్ఞాపికతో ఘనంగా సన్మానించి అవార్డు ప్రదానం చేసి అభినందనలు తెలిపారు.

## టిజిఓ రంగారెడ్డి జిల్లా అంతర్జాతీయ మహిళా దినోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించిన టిజిఓ సెంట్రల్ అధ్యక్ష, కార్యదర్శులు ఏలూరు శ్రీనివాసరావు.. శ్యామ్..




**ప్రజావినికిడి,(రంగారెడ్డి):**
రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం మహిళా విభాగం చైర్ పర్సన్ శ్రీమతి రేవతి ఆధ్వర్యంలో శనివారం రోజు 'టీజీవోస్'భవన్ లో రంగారెడ్డి జిల్లా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఉత్సవాల పోస్టర్ ను టీజీవోస్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు అదేవిదంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ శ్యామ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు డాక్టర్ రామారావు,కార్యదర్శి శ్రీనేష్ కుమార్ నోరి,మహిళా విభాగం రాష్ట్ర కోశాధికారి శ్రీమతి శాంతి శ్రీమతి శిరీష,నరహరి, షౌకత్ మొదలగు వారు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
షాద్ నగర్ నియోజవర్గంలో ప్రజావినికిడి దినపత్రికలో పనిచేయడానికి అర్ సి ఇన్చార్జిషాద్ నగర్ టౌన్ రిపోర్టర్ మండలల వారీగా రిపోర్టర్ లు కావలెను..
ఆసక్తి కలవారు ఈ నెంబర్ కు కాల్ చేయగలరు.
8978701613. 7013016545

# లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ ఇళ్ళ పంపిణీ

**డబల్ బెడ్ రూమ్ లు లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**తొలి విడతలో 1200 ఇండ్ల పట్టాలను అందజేస్తాం. ఎమ్మెల్యే..**







**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు.తొలివిడతగా లబ్ధిదారులకు 1,200 ఇళ్లను అందజేస్తున్నట్లు ఆయన వివరించారు. పట్టణంలోని 28 వార్డుల నుంచి ఒక్కొక్క వార్డు నుంచి ఇద్దరు లబ్ధిదారులను ఎంపిక చేశారు. అన్ని వార్డులలో కలిపి మొత్తం 56 పత్రాలను ఎమ్మెల్యే శంకర్ చేతులమీదుగా లాంఛనంగా ఇళ్ల పట్టాలు ఇప్పించారు.ఇళ్లలో అన్ని సదుపాయాలు కల్పించామని, ఎలాంటి ఇబ్బంది లేకుండా లబ్ధిదారులు గృహప్రవేశం చేయవచ్చని వెల్లడించారు. ఎక్కడ మంజూరైన వెళ్లాలని,ఒకవేళ అర్హులు ఎవరికైనా ఇల్లు రాకపోతే వారికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించే ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.పెద్ద ఎత్తున లబ్ధిదారులు ఈ కార్యక్రమానికి హాజరు కావడంతో అక్కడ పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సరిత,తహసిల్దార్ నాగయ్య, మున్సిపల్ కమిషనర్ సునీత, మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర్,వైస్ చైర్మన్ అందేమోహన్, మున్సిపాలిటీలోని అన్ని వార్డులకు కౌన్సిలర్లు నాయకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# షాద్ నగర్ లో వైభవంగా సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన..

## హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ప్రముఖులు..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** సంత్ సేవాలాల్ మహారాజ్ తన సేవలతో..తన అడుగులతో గిరిజన హృదయాలలో శాశ్వతంగా నిలిచిపోయిన అరుదైన దైవం, ఆధ్యాత్మిక వైభవం సేవాలాల్ మహారాజ్ అని షాద్ నగర్ ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ కొనియాడారు. పట్టణంలోని టీచర్స్ కాలనీలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన, పరివార దేవతల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని శనివారం గిరిజన సోదరులు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పూజా కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్టాపనను పురస్కరించుకొని ఉదయం 8 గంటలకు ప్రాతః కాల పూజలు, మహాత్మా వనము, యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట,పూర్ణకుంభ నివేదన,వేద ఆశీర్వచనము తదితర కార్యక్రమాలు జరిగాయి.గిరిజన నాయకులు పెద్ద ఎత్తున కార్యక్రమానికి హాజరయ్యారు. అదేవిధంగా ఎమ్మెల్యేతో పాటు భారీ ఎత్తున కాంగ్రెస్ నాయకులు హాజరు కావడంతో, మరోవైపు భక్తుల సందడి కూడా కనిపించడంతో అత్యంత శోభాయమానంగా కార్యక్రమం జరిగింది.

**సేవాలాల్ సేవలు మరువలేని,ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

గిరిజన జాతిని రక్షించేందుకు, వారికి సేవలు అందించేందుకు, చైతన్యం తీసుకువచ్చేందుకు సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ చేసిన కృషి అనిర్వచనీయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.అందుకే ఆయన గిరిజనుల ఆరాధ్య దైవంగా కొలవబడుతున్నాడని ప్రశంసించారు.అలాంటి మహనీయుడు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా వెల్లడించారు. గిరిజనులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని,వారికి సంబంధించిన ఏ కార్యక్రమాలైనా విజయవంతంగా పూర్తి కావడానికి పూర్తిస్థాయిలో సహకరిస్తానని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా గిరిజన సోదరులతో కలిసి ఆయన నృత్యం చేయడం విశేషం.

**సమాజ హితుడు సేవాలాల్ - మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి**

తన బోధనల ద్వారా బంజారాలను సన్మార్గంలో నడిపించేందుకు విశేష కృషి చేశారని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి కొనియాడారు.

ప్రజా శ్రే యస్సు కోసం అనేక ఉద్యమాలు చేశారని తెలిపారు. ప్ర జలంతా ఐక్యంగా ఉండాలని, మహనీయులను ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.ఈ సందర్భంగా గిరిజనులు పట్టణంలో భారీ ర్యాలీని నిర్వహించారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు స్థానిక చౌరస్తాలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు



అర్పించారు. ఆటపాటలతో గిరిజన ప్రత్యేక నృత్యాలతో అలరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అంగనూర్ బసవేశ్వర్,అందె మోహన్,గిరిజన నేత దాస్ రామ్ నాయక్,సిపిఎం నేత రాజు,సిపిఐ శీను నాయక్, మిట్టు నాయక్, ఏసీపి రాములు నాయక్,డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి,గోపాల్ నాయక్,మంగు నాయక్,రమావత్ రాజు, ఈశ్వర్ నాయక్,శ్రీను నాయక్, రఘునాయక్, బుజ్జిబాబు నాయక్,పవన్ చౌహన్,బాబు నాయక్,బాలు నాయక్ నారాయణ కిషన్ నాయక్ ఎడి రాంసింగ్,కౌన్సిలర్ రాజు నాయక్,జివిఎస్ శీను నాయక్ ఆయా గిరిజన సర్పంచులు మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన వంట కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):**

ప్రభుత్వాలు కార్మికుల శ్రమను దోచుకుంటే ఉరుకునేదిలేదని, సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారం రాష్ట్రంలోని మధ్యాహ్న భోజన వంట కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు డిమాండ్ చేశారు. హైదరాబాద్ హిమాయత్ నగర్ సత్యనారాయణ రెడ్డి భవన్ లో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికుల సంఘం (ఏఐటీయూసీ) రాష్ట్ర కౌన్సిల్ సమావేశం అధ్యక్షురాలు ప్రేమ పావని అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ఎస్ బాలరాజు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పాలకుల కార్మిక వ్యతిరేక విధానాల వల్ల మధ్యాహ్న భోజన వంట కార్మికుల దుర్భరమైన పరిస్థితులు అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలు చేయడం లేదని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం నెలకు వెయ్యి రూపాయలు ఉన్న వేతనాలను 2000 అదనంగా పెంచి 3000 రూపాయలు ఇప్పటికి చెల్లిస్తున్నారని, దింతో వారి కుటుంబపోషణ భారమై దిక్కుతోచని స్థితిలో జీవితాలు గడుపుతున్నారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మధ్యాహ్న




భోజన వంట కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించి న్యాయం చేయాలనీ కొరారు.

సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ, ఎన్నికల మానిఫెస్టోలో మధ్యాహ్న భోజన వంట కార్మికుల వేతనాలు పదివేలకు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పుర్తిగా విస్మరించిందని అన్నారు.సెంట్రల్ కిచెన్ విధానం పేరుతోని హారే రామ హారే కృష్ణ అనే స్వచ్ఛంద సంస్థకు సంబంధించిన అక్షయపాత్రకు కట్టబెట్టాలని రేవంత్ రెడ్డి ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. మధ్యాహ్న భోజన వంట కార్మికుల సంవత్సర కాలపు అల్పాహారం బిల్లులను,వంట బిల్లులు వేతనాలు, కోడిగుడ్ల బిల్లులు వెంటనే విడుదల చేసి ఆదుకోవాలని అయన కోరారు. సమావేశంలో సంఘం ఉప ప్రధాన కార్యదర్శి సత్తెనపల్లి విజయలక్ష్మి వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేష్ కార్యదర్శులు, మీస లక్ష్మణ్, రామకృష్ణ, కోశాధికారి రంగారెడ్డి,కౌన్సిల్ సభ్యులు పోరెడ్డి ప్రమీల,సామల రమ,గడ్డం భారతి, ముద్దబోయిన భారతి,మంగ, ప్రభావతి,పద్మ, శారధ,సరస్వతి, కళావతి, రాజేశ్వరి, అయ్యవారి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

## బసవతారకం ఇండో-అమెరికర్ కాన్సర్ హాస్పిటల్ కు ధన్యవాదాలు

### ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి..

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**

వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఎఫ్.సీ.ఐ.కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నందు బసవతారకం ఇండో-అమెరికన్ కాన్సర్ హాస్పిటల్&పరిశోధన సంస్థ వారు నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..ఈ సందర్భంగా మహిళలకు నిర్వహిస్తున్న పరీక్షల మీద డాక్టర్లను అడిగి పలు వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ,ఇట్టి పరీక్షలు ఉచితంగా చేయడానికి ముందుకు వచ్చిన బసవతారకం ఇండో-అమెరికర్ కాన్సర్ హాస్పిటల్ వారికి ధన్యవాదాలు తెలిపారు.విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు క్యాన్సర్ నివారణ,ముందస్తు గుర్తింపు




మరియు అందుబాటులో ఉన్న చికిత్సా ఎంపికల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమాలు కీలకమైన ఆరోగ్య సంరక్షణ సమాచారాన్ని తరచుగా పొందలేని నిరుపేద వ్యక్తులను లక్ష్యంగా చేసుకుంటాయి అని అన్నారు.ఆరోగ్య సంరక్షణ సేవలకు అతీతంగా ఈ విస్తృతమైన సౌకర్యం విద్యా కార్యక్రమాలు నిర్వహిస్తుంది మరియు సమగ్రమైన



అదేవిదంగా అందుబాటులో ఉండే ఆరోగ్య సంరక్షణ నిర్ధారించడానికి అత్యంత నైపుణ్యం కలిగిన అంకాలజిస్టులు అలాగే ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్,బి.ఎన్ రెడ్డి.నగర్.డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,సత్తిరెడ్డి పలువురు డాక్టర్లు,కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఫ్యూచర్ సిటీ సిపి సుధీర్ బాబు




**ప్రజావినికిడి,(కొత్తూరు):**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు పోలీస్ స్టేషన్‌ను ఫ్యూచర్ సిటీ సిపి సుధీర్ బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్ ప్రాంగణం,రికార్డ్ రూమ్,స్టేషన్ రైటర్ రూమ్,రిసెప్షన్ సెంటర్ వంటి విభాగాలను పరిశీలించి,వాటిని చక్కగా నిర్వహించుకోవాలని సూచించారు.నేరాల రేటు,రోడ్డు ప్రమాదాలు,చోరీ కేసులు,నమోదైన కేసుల పురోగతిపై ఆయన ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో డిసిపి సిహెచ్ శిరీష,ఏసీపీ ఎస్.లక్ష్మి నారాయణ,సీఐ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్నది ప్రెస్టీజియస్ స్కూల్ సైన్స్ ఫెయిర్




**ప్రజావినికిడి, (హైదరాబాద్):** ప్రెస్టీజియస్ స్కూల్ తన క్యాంపస్‌లో ఆకట్టుకునే సైన్స్ ఫెయిర్‌ను నిర్వహించారు. విద్యార్థుల వినూత్న, సృజనాత్మక ప్రాజెక్టులను ప్రదర్శించారు.ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులు బిజినెస్ కౌన్సిల్‌లో మహిళా చైర్‌పర్సన్, తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్,ఇండస్ట్రీ వ్యవస్థాపకురాలు బెల్లం మాధవి, రాష్ట్రపతి అవార్డు గ్రహిత సామాజిక కార్యకర్త, వ్యవస్థాపకురాలు, ది యంగేటర్స్ వాయిస్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు మనోజ్ సవేరా ఖన్నా, ప్రొఫెషనల్ వాల్ మ్యూరల్ ఆర్టిస్ట్,యంగ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ కంటెంట్ క్రియేటర్ ఉదయ్ సోమ ల చేతుల మీదుగా ప్రారంభించారు. వారు విద్యార్థుల ప్రయత్నాలను అభినందించారు. శాస్త్రీయ ఆలోచన ఆవిష్కరణలను అభివృద్ధి చేయడానికి వారిని ప్రోత్సహించారు.

ప్రదర్శన ముఖ్యాంశాలలో పనిచేసే రోబోటిక్ మోడల్,ట్రాఫిక్ సెన్సార్ సిగ్నల్ సిస్టమ్ ఉన్నాయి. ఇది సందర్శకుల నుండి ప్రత్యేక దృష్టిని ఆకర్షించింది. పునరుత్పాదక శక్తి, పర్యావరణ పరిరక్షణ ఆరోగ్య అవగాహనపై విద్యార్థులు కూడా ప్రాజెక్టులను ప్రదర్శించారు. వారు తమ నమూనాలను నమ్మకంగా వివరించారు. బలమైన శాస్త్రీయ అవగాహనను ప్రదర్శించారు.

పాఠశాల నిర్వహణ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అంకితభావం కృషి చేసిన విద్యార్థులను ఉపాధ్యాయులను జౌనస్ పానీ,మరి ఠాకూర్ సంధ్యా రాణి లు అభినందించారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత, ప్రదర్శన నైపుణ్యాలను ప్రశంసించారు.


శాస్త్రీయ అభ్యాసాన్ని ప్రోత్సహించడంలో యువ ఆవిష్కర్తలను పెంపొందించడంలో పాఠశాల నిరంతర నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తుందనీ పేర్కొన్నారు.

## శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం దశమ వార్షికోత్సవం.



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**

శనివారం రోజు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వైదేహి నగర్ కాలనీలో వచ్చే నెల మార్చ్ 25 & 26 తేదీలలో జరగనున్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం దశమ వార్షికోత్సవ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన శ్రీ వల్లభ మహాగణపతి అలాగే శ్రీ వీరాంజనేయ స్వామి వాళ్లకు నిర్వహించిన ప్రత్యేక అభిషేక కార్యక్రమంలో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి వనస్థలిపురం మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు పి.వి.ఎల్ నారాయణరావు, సెక్రటరీ ఎం.శ్రీనివాసులు, కోశాధికారి ఎం.లీలానాథ్ పార్టీ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, మరియు తదితరులు ఉన్నారు.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి..

## రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి..











**ప్రజావినికిడి,(రంగారెడ్డి):**
ఆహార భద్రత చట్టం పకడ్బందీగా అమలు చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగాలని రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్, హయత్ నగర్ మండలంలో క్షేత్ర పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా చౌక ధర దుకాణాలను, అంగన్వాడి కేంద్రాన్ని, విక్టోరియా మెమోరియల్ రెసిడెన్షియల్ హాస్టల్,స్కూల్, వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ ను కమిషన్ సభ్యులు ఆనంద్, శారద,భారతి, జ్యోతిలతో కలిసి రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా చైర్మన్ జాతీయ ఆహార భద్రతా చట్టం - 2013 అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. చైర్మన్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు, అంగన్వాడీలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు ప్రణాళిక బద్ధంగా మెనూ ను రూపొందించిందని, దానికి అనుగుణంగా మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. ఆహార భద్రత చట్టం పకడ్బందీగా అమలు చేయాలని,ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు.పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులందరికీ చేరేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. లబ్దిదారులకు చట్టబద్ధమైన హక్కులు అమలు చేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, బరువు తక్కువ ఉన్న పిల్లలు, గర్భిణులు, బాలింతలకు కోడిగుడ్లు, పోషకాహారం కచ్చితంగా అందించాలని ఆదేశించారు.స్టాక్ రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని జిల్లా సంక్షేమ అధికారికి సూచించారు. స్టాక్ రిజిస్టర్లు, అమ్మకాల రిజిస్టర్లు, కేటాయింపు ఉత్తర్వులు, ఈ-పోస్ లావాదేవీలను పరిశీలించారు. లబ్దిదారులకు బియ్యం సకాలంలో అందుతున్నాయా, అక్రమాలు జరుగుతున్నాయా అనే అంశాలపై వివరాలు తీసుకున్నారు. ఐసిడిఎస్,పీఎం పోషణ పథకాల అమలు, పోషకాహార సరఫరా నాణ్యత, ప్రసూతి ప్రయోజన పథకం అమలు, ఎన్ఎఫ్ఎస్ఏ కింద అర్హ కుటుంబాల గుర్తింపు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ పనితీరు,సామాజి క తనిఖీలు, విజిలెన్స్ కమిటీల పనితీరు, గోదాముల పరిస్థితి,నాణ్యత సంరక్షణ చర్యలపై చర్చించారు. నాణ్యమైన ఆహార ధాన్యాలు పార దర్శకంగా, సకాలంలో లబ్దిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.
ప్రజల,విద్యార్థుల సమస్యలను తెలిపేందుకు పాఠశాల,చౌక ధర దుకాణాల ఆవరణలో అధికారుల ఫోన్ నెంబర్లతో కూడిన ఫిర్యాదు పట్టికను అమర్చాలని అధికారులకు సూచించారు. అంగన్వాడీలలో పిల్లలతో పాటు గర్భిణీ స్త్రీలకు పోషకాహారాన్ని అందించాలని చైర్మన్ సూచించారు. ఎప్పటికప్పుడు రేషన్ నిల్వలను రిజిస్టర్లలో నమోదు చేయాలని అదేవిధంగా సరుకులపై గడువు తేదీని పరిశీలించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ కమిషన్ చైర్మన్ పర్యటనలో ఆర్డీఓలు అనంత్



రెడ్డి,జగదీశ్వర్ రెడ్డి,డిఇఓ సుసిందర్ రావు, డీఎంహెచ్ఓ లలితా దేవి,జిల్లా పౌర సరఫరాల అధికారి వనజాత, జిల్లా మేనేజర్ హరీష్,సంక్షేమ శాఖ అధికారులు రామరావు, రామేశ్వరి దేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలతో అందరం కలిసి మహా జాతరను విజయవంతం చేశాం..

**అభివృద్ధి పనులు అనేవి నిరంతర ప్రక్రియ.. -200 సంవత్సరాలు నిలిచిపోయేలా పనులు చేశాం..**

**పూర్తికాని 5 శాతం పనులను వెంటనే పూర్తి చేయాలి.. -బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాల అభివృద్ధి..**

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి..**

**ప్రజావినికిడి,(ములుగు):**
గత నెల 28 నుండి 31వ తేదీ వరకు జరిగిన మేడారం మహా జాతర విజయవంతం కావడానికి అందరం పట్టుదలతో పనిచేయడం వల్లే విజయవంతమైందని,మేడారంలో భక్తులకు సౌకర్యాలు కల్పించే విషయం నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.
శనివారం ములుగు జిల్లా ఎస్.ఎస్. తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం నకు హెలికాప్టర్ లో చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క లకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్,డిఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, తదితరులు పుష్ప గుచ్ఛాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు.
రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క లు వన దేవతలను దర్శించుకున్నారు.
మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దనసరి అనసూయ సీతక్క సమ్మక్క సారలమ్మ గోవిందరాజు పగిడిద్ద రాజు దేవతల గద్దెల చుట్టూ రాతి నిర్మాణాన్ని, ఆలయ చుట్టూ ప్రకారం,ప్రధాన ఆర్చిలను,ప్రహరీ సాండ్ స్టోన్ చిత్రాలను,చుట్టూ డ్రైనేజీ,మీడియా టవర్ లను,గద్దెల చుట్టూ ఉన్నా గ్రిల్స్ లను ఆలయ ఫ్లోరింగ్ ను కూలంకషంగా పరిశీలించారు.
అనంతరం వాహనం లో జంపన్న వాగు, హరిత,ఊరట్టం, చిలకల గుట్ట,ఆర్ టి సి జంక్షన్ లను కూలంకషంగా పరిశీలించారు.
అనంతరం మంత్రులు మేడారంలోని హరిత హోటల్ లో సంబంధిత శాఖల ఉన్నత జిల్లా అధికారులతో , మేడారం జాతర అభివృద్ధి పనుల పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శాఖల వారిగా పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మేడారంలోని సమ్మక్క సారలమ్మలను దర్శించుకోవడానికి నిత్యం భక్తులు వివిధ ప్రాంతాల నుండి చేరుకుంటున్నారని సెలవు రోజులలో లక్షలాదిమంది భక్తులు అమ్మవార్ల దర్శన భాగ్యం కోసం చేరుకుంటున్నారని అన్నారు.మేడారం చేరుకునే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా నిరంతరం ఏర్పాట్లు చేస్తూనే ఉండాలని, ముఖ్యంగా పారిశుధ్య




పనులపై దృష్టి సారించాలని సూచించారు. ఆలయ ప్రాంతంలో చేపట్టిన పునర్నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, గుత్తేదారులకు ఎట్టి పరిస్థితుల్లో బిల్లులు ఆపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక పట్టుదలతో ఈ జాతరను ఎన్నడు లేని విధంగా విజయవంతం చేయాలన్న సంకల్పంతో 251 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని,ప్రధాన ద్వారం తో పాటు గద్దెల ప్రాంతం చరిత్రలో నిలిచిపోయే విధంగా ఏర్పాట్లు చేశామని,2 వందల సంవత్సరాల వరకు చెక్కుచెదరకుండా పనులు చేయడం జరిగిందని వివరించారు. మహా జాతరకు వచ్చిన భక్తులకు త్రాగునీరు ఇబ్బంది ఏర్పడకుండా చర్యలు తీసుకోవడంతో పాటు నివాస స్థలాలు ఏర్పాటు చేసి అధికారులు విజయవంతం చేశారని, ముఖ్యంగా పారిశుధ్య పనులపై దృష్టి సారించడం చెప్పుకోదగ్గ విషయమని అధికారులను అభినందించారు. జాతరకు ముందే 95 శాతం వరకు పనులు పూర్తయ్యాయని, మిగతా ఐదు శాతం పనులను సైతం వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.
రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి ప్రకారం ఆలయం పునర్నిర్మాణం చేయడం జరిగిందని, భవిష్యత్తు తరాలకు 200 సంవత్సరాల వరకు ఎంత మంది భక్తులు వచ్చిన వారందరికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కావాల్సిన వసతులను రోడ్ల విస్తరణ నివాసయోగ్యం ఇతర వసతులు కల్పించడం జరిగిందని, అమ్మవార్ల గద్దెలు, ఆలయ ప్రకారం, ప్రజా ప్రభుత్వం చేసిన అభివృద్ధి ప్రపంచం మొత్తం జాతర వైపు చూసిందని పేర్కొన్నారు.
భక్తుల రద్దీ దృష్ట్యా మిగిలిన పనులను త్వరలోనే నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పూర్తిస్థాయిలో పెండింగ్ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మేడారం ప్రాంతంలో ఉన్న రెండు చెరువులను సుందరీకరించాలని వాటికి సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సూచించారు.
ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం జంపన్న వాగులో నిరంతరం నీరు ప్రవహించే విధంగా చెక్ డాం ల నిర్మాణానికి ప్రణాళికల సిద్ధం చేయాలని, రహదారులకు ఇరువైపులా ప్లాంటేషన్ చేయాలని అన్నారు.
భక్తులు రద్దీగా ఉండే ప్రదేశాలను గుర్తించి శాశ్వత ప్రతిపాదికన త్రాగునీరు మరుగుదొడ్లు మౌలిక వసతులు కల్పించాలని, జాతర సమయంలో దెబ్బతిన్న చిన్నచిన్న పనులను ఆలయ ఫ్లోరింగ్ డ్రైనేజీ వ్యవస్థ లోపాలను గుర్తించి వాటిని వెంటనే సరి చేయాలని ఆదేశించారు.
అనంతరం మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ, మొట్టమొదటిసారిగా జాతర అనంతరం అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని,జాతర అనంతరం కూడా అధికారులకు మరింత బాధ్యత పెరిగిందని మనసా వాచా కర్మణా మిగిలిన పనులను పూర్తి చేయాలని అన్నారు.
మేడారం ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయడం కోసం ప్రజా ప్రభుత్వం రెండవ మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయడం జరుగుతుందని దానిలో భాగంగా మేడారం ప్రాంతంలోని రెండు చెరువులను అభివృద్ధి చేయడం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్,మీడియా భవన్ వంటి నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.జాతర విజయవంతంలో అధికారులు చేసిన కృషి ఎన్నటికీ మరువలేమని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మవార్ల శక్తిని గ్రహించి ప్రతి పని విషయంలో చొరవ చూపారని,ఏకంగా క్యాబినెట్ సమావేశం నిర్వహించి అమ్మవార్ల భక్తి చాటారని అన్నారు.నిత్యం తరలివస్తున్న భక్తులకు అసౌకర్యం ఏర్పడకుండా అన్ని శాఖల అధికారులు సిద్ధంగా ఉండాలని అన్నారు.
అనంతరం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియా తో మాట్లాడుతూ 2026 మేడారం మహా జాతర



అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని విజయవంతానికి కృషి చేసిన అధికారులు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రజా ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.
నాలుగు రోజులు పాటు జరిగిన మహా జాతరకు 1 కోటి 55 లక్షల మంది భక్తులు రావడం జరిగిందని, భవిష్యత్ తరాలకు 200 సంవత్సరాలు చెక్కుచెదరకుండా ఆలయం పునరుద్ధరణ చేయడం జరిగిందని భక్తుల రద్దీ కారణంగా మిగిలిన సూక్ష్మ పనులు కూడా వెంటనే పూర్తి చేయాలని అధికారులు ఆదేశించినట్లు తెలిపారు.
ముఖ్యమంత్రి సూచన మేరకు జంపన్న వాగులో 365 రోజులు నీరు ఉండే విధంగా గోదావరి నది జలాలను జంపన్న వాగుకు మళ్ళించడానికి ప్రణాళికలు తయారు చేస్తున్నామని స్పష్టం చేశారు. భక్తుల సౌకర్యార్థం పుణ్య స్నానాలు ఆచరించడానికి రెండు నుంచి మూడు మీటర్ల ఎత్తు నీరు నిల్వ ఉండే విధంగా జంపన్న వాగుపై ఐదు చెక్ డాం ల నిర్మాణాలు చేయడానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని, మేడారం ప్రాంతంలో ఉన్న రెండు చెరువులను సుందరీకరించి అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు.
బాసర నుండి భద్రాచలం వరకు గోదావరి నది పరివాహక ప్రాంతంలో ఉన్న దేవాలయాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటున్నట్లు వెల్లడించారు.
మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడుతూ, జాతర విజయవంతానికి తోడ్పడిన జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ,గిరిజన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు,కృషిచేసిన అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. జాతర అనంతరం మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పనులను నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు.జాతర నిర్వహణలో జరిగిన అసత్య ప్రచారాలు చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ & బి ఈ ఎన్ సి మోహన్ నాయక్,జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,ములుగు మునిసిపాలిటీ చైర్మెన్ చింతనిప్పుల చంద్రకళ,ఈ ఓ వీరస్వామి, పూజారులు,ఇతర ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# చెంపదెబ్బ...గోడదెబ్బ !



**ఫిబ్రవరి 28ప్రజావినికిడి,**
దేశంలో రెండు అసాధారణమైన కేసులు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. న్యాయవ్యవస్థ గట్టిగా నిలబడేలా తీసుకున్న చర్యలు ఇప్పుడు రాజకీయ నాయకుల కళ్లు తెరిపిస్తాయా లేదా అన్నది చూడాలి.
ముందుగా ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు లిక్కర్ స్కామ్‌పై ఇచ్చిన తీర్పు ఒకటయితే..ఎన్‌సిఇఆర్‌టి పుస్తకాల్లో న్యాయవ్యవస్థపై అచ్చేసిన పాఠ్యాంశం మరొకటి. ఈ రెండు కేసుల్లో న్యాయమూర్తులు ఇచ్చిన తీర్పులు లేదా ఆదేశాలు నేరుగా కేంద్రాన్ని ప్రశ్నించాయి. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని నిలదీసాయి. ఇంతకన్నా ఘోరం మరోటి ఉండదు. ఎందుకంటే తమ చేతుల్లో ఉన్న అధికారాన్ని గుప్పిట పెట్టుకుని దర్యాప్తు సంస్థల ద్వారా లిక్కర్ కేసును అల్లిన తీరు చూస్తే ఇడి, సిబిఐల పరువు పోయింది. సిబిఐ అధికారిపై విచారణ చేయాలని ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు జడ్జి చేసిన వ్యాఖ్యలు చూస్తే కేంద్రం సిగ్గుతో తలదించుకోవాలి. ఇక్కడ సిబిఐ ఇంత నిర్లక్ష్యంగా ఓ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసినందుకు బాధపడాలి. అంటే దాని ప్రతిష్టను అదే దిగజార్చుకుంది. కనీస సమాచారం, దానికి తగ్గ అవసరమైన సాక్ష్యాలు లేకుండా ఓ కేసును గాలిలో మేడలు కట్టినట్లుగా అల్లడం వెనక ఎంతటి నిర్లక్ష్యం ఉందో తెలియచేసింది. రాజ్యాంగ పదవిలో ఉన్న సిఎం కేజ్రీవాల్‌ను జైలులో పెట్టారు. ఉపముఖ్యమంత్రి సిసోడియాను జైలులో పెట్టారు. అంటే ఎంతటి దుర్మార్గానికి సిబిఐ, ఇడిలు ఒడిగట్టాయన్నది తేలిపోయింది. ఇదే విషయాన్ని జడ్జి ప్రశ్నించారు. నిజంగానే లిక్కర్ పాలసీ కేసు అన్నది ఓ అభూత కల్పన కేసు. అందులో ముడుపులు ముట్టాయనడానికి ఆధారాలు లేవు. ఈ కేసుతో సిబిఐ తన తీరును మార్చుకోవాలి. పక్కా సమాచారంతో కేసులను చేపట్టాలి. తద్వారా పోయిన ప్రతిష్టను ఇనుమడించేలా చేసుకోవాలి. ఇది సిబిఐ పరువే కాదు, దేశానికి సంబంధించి ప్రతిష్ట కూడా ఇందులో దాగి ఉంది. సిబిఐ సరిగా పనిచేస్తేనే, ప్రజలకు నమ్మిక ఉంటుంది. ఈ కేసులో ఆధారాలు ఉంటేనే హైకోర్టుకు వెళ్లడం మంచిది. అక్కడా భంగపడేకన్నా ఆధారాలు, సాక్ష్యాలను సేకరించాలి. ప్రాథమికి సమాచారం ఉంటేనే ముందుకు నడవాలి. రాజకీయ కక్షసాధింపులకు పాల్పడే కేసుల నుంచి సిబిఐ, ఇడిలలను దూరంగా ఉంచడం మంచిది. నిజానికి కెసిఆర్ హయాంలో జరిగిన అవినీతిపై కేసులు లేవు. జగన్ హయాంలో జరిగిన ఆర్థిక అవతవకతలపైనా కేసులు లేవు. ఇలాంటి వారి వల్ల ప్రజాధనం దుర్వినియోగం అయ్యింది. వీటిపై చర్యలు తీసుకుంటే రాష్ట్రాల్లో పాలకుల్లో భయం ఉంటుంది. ఇకపోతే మరో కేసులో సుప్రీం చీఫ్ జస్టిస్ చేసిన వ్యాఖ్యలు కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపాయి. జాతీయ, విద్యా పరిశోధన, శిక్షణ మండలి ఎన్‌సిఇఆర్‌టి ప్రచురించిన ఎనిమిదో తరగతి సాంఘికశాస్త్రంలో 'కరప్షన్ ఇన్ ది జ్యూడిషియరీ' అనే పాఠ్యాంశం తీవ్ర వివాదమైంది. సుప్రీంకోర్టు ఈ అంశాన్ని సూమోటోగా విచారణకు తీసుకోవడమే గాక.. ఆ సందర్భంగా ఆగ్రహంతో స్పందించిన తీరు, సిజెఐ చేసిన వ్యాఖ్యలు దేశాన్ని కుదిపేశాయి. 'న్యాయవ్యవస్థ అధికారాన్ని అణచివేసేలా, గౌరవాన్ని కించపర్చేలా, ఉద్దేశ్య పూర్వకంగా చేసిన కుట్రగా ఇది కనిపిస్తోంది. దీనిని పట్టించుకోకుండా వదిలేస్తే ప్రజలు, యువత మనసుల్లో న్యాయవ్యవస్థ పవిత్రత దెబ్బతినే అవకాశం ఉంది.' అని విచారణ సందర్భంగా సిజెఐ అన్న వ్యాఖ్యలు అక్షర సత్యాలు. జవాబుదారీతనం ఏర్పడేంతవరకు ఈ వ్యవహారాన్ని మేం వదలిబెట్టం. దీని వెనుక ఎవరున్నారో మేం తెలుసుకోవాలనుకుంటున్నామని సిజెఐ అనడం చూస్తుంటే..ఎంతటి నిర్లక్ష్యం ఉందో తేటతెల్లం అయ్యింది. ఈ వ్యవహారంతో కేంద్ర ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానానికి బేషరతుగా క్షమాపణలు చెప్పవలసి వచ్చింది. ఆ చాప్టర్లను ఇద్దరు వ్యక్తులు రూపొందించారని, వారు యుజిసి లేదా మరే మంత్రిత్వ శాఖతోనూ కలిసి పనిచేయడం లేదని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వివరణ ఇచ్చారు.ఆ పాఠ్యాంశాన్ని ముద్రించిన ఎనిమిదో తరగతి సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకాన్ని పూర్తిగా నిషేధించాలని, ఇప్పటికే ప్రచురితమైన పుస్తకాలను వెనక్కి తీసుకోవాలని ధర్మాసనం ఆదేశించడం ద్వారా ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని గట్టిగా నిలదీసినట్లు అయ్యింది. అయితే 8వ తరగతి పాఠ్యాంశం వంటిది హఠాత్పరి ణామం కాదు. గత దశాబ్ద కాలంగా ఎన్‌సిఇఆర్‌టి, ఇతర కేంద్ర ప్రభుత్వ పరిధిలోని సంస్థల చర్యలు తరచు వివాదాస్పదంగా మారుతున్న విషయం అందరికీ తెలిసిందే! పాఠ్యాంశాల్లో కొన్ని తొలగింపులు, అర్థరహిత మైన చేర్పులతో మీడియాలో పతాక శీర్షికల్లో వస్తూనే ఉన్నాయి. ఆయా సందర్భాల్లో చరిత్రకారులు, సామాజిక శాస్త్రవేత్తలూ వాటిని ఎత్తిజూపి ప్రజలు, ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నారు. ఇప్పుడు నేరుగా న్యాయ వ్యవస్థనే టార్గెట్ చేయడం, సుప్రీం ధర్మాగ్రహంతో కేంద్రం ఆత్మరక్షణలో పడింది. నేరుగా ప్రధానమంత్రి కార్యాలయమే రంగంలోకి దిగి నష్ట నివారణ చర్యలు చేపట్టవలసి వచ్చింది. ఈ రెండు వ్యవహారాల్లో కేంద్రం నేరుగా దొరికి పోయింది. కేజ్రీవాల్‌ను అణచివేసే కుట్ర జరిగిందన్న ఇక్కడ తెలిసిపోయింది. అన్నా హజారే చేపట్టిన అవినీతి వ్యతిరేక ఉద్యమంలో పుట్టుకుని వచ్చిన కేజ్రీవాల్ ఢిల్లీ ముఖ్యమంత్రి అయ్యారు. పంజాబ్‌లో పాగా వేశారు. దేశంలో అనేక చోట్ల ఉనికి చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయనను అవినీతి ముద్రతో అణివేసే ప్రయత్నం జరిగిందన్న వాదనలు వచ్చాయి. తెలంగాణలో కెసిఆర్ తనయ కవితను కూడా ఇందులో చేర్చారు. నిజానికి ఈ కేసు బలంగా ఉంటే కోర్టు ఇంత తీవ్రంగా వ్యాఖ్యలు చేసివుండేది కాదు. రాజకీయంగా తీసుకునే నిర్ణయాలకు సిబిఐ, ఇటి లాంటి వ్యవస్థలను దుర్వినయోగం చేయడం తగదు. ఇప్పటికైనా కేంద్రం తగు జాగ్రత్తలు తీసుకుని ప్రజలకు మేలుజరిగే మంచి పనులపై దృష్టి సారించాలి. అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలి. అందుకు సమర్థవంతులైన అధికారులను నియమించుకోవాలి.

## ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడి..
## ఖతార్, యూఏఈలోని భారతీయులకు ఎంబసీల కీలక హెచ్చరికలు

**ఫిబ్రవరి 28ప్రజావినికిడి,**
మధ్యప్రాచ్యంలో ఒక్కసారిగా ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరడంతో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ సైనిక చర్య ప్రారంభమైన నేపథ్యంలో ఆ ప్రాంతంలోని ఖతార్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ), ఇరాన్ దేశాల్లో నివసిస్తున్న భారతీయ పౌరుల భద్రత కోసం భారత రాయబార కార్యాలయాలు అత్యవసర హెచ్చరికలు జారీ చేశాయి. అందరూ అత్యంత జాగ్రత్తగా ఉండాలని, అనవసర ప్రయాణాలు మానుకోవాలని సూచించాయి.



ఖతార్‌లోని దోహాలో ఉన్న భారత రాయబార కార్యాలయం ఒక కీలకమైన అడ్వైజరీని విడుదల చేసింది. "ప్రస్తుత ప్రాంతీయ పరిస్థితి దృష్ట్యా, ఖతార్‌లోని భారత పౌరులందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఎంబసీ, స్థానిక అధికారులు జారీ చేసే వార్తలు, సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి" అని పేర్కొంది. ప్రజల భద్రత దృష్ట్యా సైనిక స్థావరాలకు దూరంగా ఉండాలని, ఇళ్లు లేదా ఇతర భవనాల్లోనే సురక్షితంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని స్థానిక అధికారులు జారీ చేసిన హెచ్చరికలను పాటించాలని కోరింది.ఇదే తరహాలో యూఏఈలోని భారత రాయబార కార్యాలయం కూడా అక్కడి భారతీయులకు కీలక సూచనలు చేసింది. అనవసర ప్రయాణాలకు దూరంగా ఉండాలని, అప్రమత్తంగా వ్యవహరించాలని, స్థానిక అధికారులు, ఎంబసీ జారీ చేసే భద్రతా మార్గదర్శకాలను తప్పక పాటించాలని స్పష్టం చేసింది. అబుదాబి, దుబాయ్‌లోని భారత రాయబార కార్యాలయాలు యథావిధిగా పనిచేస్తున్నాయని, అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించేందుకు టోల్-ఫ్రీ, వాట్సాప్ నంబర్లను అందుబాటులో ఉంచినట్లు తెలిపింది.
ఇక, ఉద్రిక్తతలకు కేంద్రంగా ఉన్న ఇరాన్‌లోని టెహ్రాన్‌లో భారత ఎంబసీ కూడా తమ పౌరులకు హెచ్చరికలు జారీ చేసింది. భారతీయులందరూ అత్యంత జాగరూకతతో ఉండాలని, అనవసరంగా బయట తిరగవద్దని, వీలైనంత వరకు ఇళ్లకే పరిమితం కావాలని సూచించింది. స్థానిక పరిస్థితులను నిరంతరం గమనిస్తూ, తదుపరి మార్గదర్శకాల కోసం వేచి చూడాలని కోరుతూ ఎమర్జెన్సీ కాంటాక్ట్ వివరాలను అందించింది.
ఈ హెచ్చరికలన్నింటికీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటన నేపథ్యంగా నిలిచింది. ఇరాన్‌పై అమెరికా సైనిక దళాలు భారీ స్థాయిలో నిరంతర దాడి చేస్తున్నాయని శనివారం ఉదయం ఆయన ప్రకటించారు. "మేము వారి క్షిపణులను నాశనం చేస్తాం. వారి క్షిపణి పరిశ్రమను నేలమట్టం చేస్తాం" అని తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో విడుదల చేసిన వీడియో సందేశంలో ట్రంప్ స్పష్టం చేశారు. ఈ పరిణామంతోనే మధ్యప్రాచ్యంలో యుద్ధ వాతావరణం నెలకొంది.

# టీటీడీ వార్షిక బడ్జెట్ ప్రకటన...

**202627 ఆర్థిక సంవత్సరానికి రూ.5,456.26 కోట్ల బడ్జెట్‌కు ఆమోదం**

**విద్యా సంస్థల్లో మౌలిక వసతుల కోసం రూ.118.89 కోట్లు కేటాయింపు**


**తిరుమలలో రిలయన్స్ సహకారంతో కొత్త అన్న ప్రసాద భవనం నిర్మాణం**

**యూపీఐ ద్వారా శ్రీవారి ముడుపు పత్రం పథకం ప్రయోగాత్మక పరిశీలన**

**సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసేవారిపై చట్టపరమైన చర్యలు**

**ఫిబ్రవరి 28ప్రజావినికిడి,**
తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ధర్మకర్తల మండలి 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.5,456.26 కోట్ల భారీ బడ్జెట్‌కు ఆమోద ముద్ర వేసింది. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన శనివారం జరిగిన బోర్డు సమావేశంలో భక్తుల సౌకర్యాలు, ఆలయాల అభివృద్ధి, భద్రతా ప్రమాణాల పెంపుపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ టీటీడీ చరిత్రలోనే తొలిసారిగా విద్యా సంస్థల అభివృద్ధికి రూ.118.89 కోట్లను కేటాయించారు. ఈ నిధులతో డిజిటల్ క్లాస్ రూములు, హాస్టల్ బ్లాకులు, వంటగదుల ఆధునికీకరణ చేపట్టనున్నారు.తిరుమలలో భక్తుల రద్దీకి అనుగుణంగా అన్న ప్రసాద వితరణను మరింత విస్తరించేందుకు రిలయన్స్ సంస్థ ముందుకొచ్చింది. సుమారు రూ.100 కోట్ల నుంచి 120 కోట్ల మేర రిలయన్స్ అందించే విరాళాలతో అధునాతన అన్న ప్రసాద భవనం, వంటశాల నిర్మాణానికి బోర్డు ఆమోదం తెలిపింది. అలాగే, భక్తులు తమ మొక్కులను సులభంగా చెల్లించుకునేందుకు 'శ్రీవారి ముడుపు పత్రం' పథకాన్ని ప్రయోగాత్మకంగా ప్రారంభించనున్నారు. దీని ద్వారా భక్తులు యూపీఐ ద్వారా చెల్లింపులు జరిపి, ముడుపు పత్రాన్ని పొంది నేరుగా హుండీలో సమర్పించవచ్చు.ఆధ్యాత్మిక వ్యాప్తిలో భాగంగా దేశవ్యాప్తంగా ఆలయాల నిర్మాణానికి టీటీడీ శ్రీకారం చుట్టింది. కోయంబత్తూర్, గువహటి, బెలగావి, పాట్నా (మోకామా) నగరాల్లో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించిన స్థలాల్లో శ్రీవారి ఆలయాలను నిర్మించనున్నారు. అలాగే పార్వతీపురం మన్యం జిల్లాలో శ్రీ వేంకటేశ్వర దివ్య క్షేత్ర నిర్మాణానికి రూ.14.25 కోట్లు కేటాయించారు. వైఎస్సార్ జిల్లా ఒంటిమిట్టలో 108 అడుగుల జాంబవంతుడి విగ్రహం ఏర్పాటుకు డ్రై ఐలాండ్ నిర్మాణం కోసం రూ.20.17 కోట్లు మంజూరు చేశారు. ఏప్రిల్ 1న ఒంటిమిట్టలో జరిగే సీతారాముల కల్యాణానికి హాజరయ్యే దాదాపు 70 వేల మంది భక్తులకు అదనంగా ఒక్కోటి రూ.50 విలువైన తిరుమల లడ్డును ఉచితంగా అందించాలని నిర్ణయించారు.
భద్రత విషయంలోనూ టీటీడీ కఠిన చర్యలు చేపట్టింది. అలిపిరి తనిఖీ కేంద్రంలో రూ.8 కోట్లతో అత్యాధునిక స్కానర్లు ఏర్పాటు చేయనున్నారు. తిరుపతిలో రూ.10.75 కోట్లతో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి, దేశవ్యాప్తంగా ఉన్న టీటీడీ ఆస్తులను పర్యవేక్షించనున్నారు. ఆర్మీ వెల్ఫేర్ ద్వారా తిరుపతి, తిరుమలలో మొత్తం 727 మంది భద్రతా సిబ్బందిని నియమించుకోనున్నారు. వకుళమాత ఆలయంలో 'అక్షర గోవిందం' పేరుతో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు.ఆలయాలు, ప్రాకారాలు, రాజగోపురాల నిర్మాణ వ్యయాలను దృష్టిలో ఉంచుకుని శ్రీవాణి ట్రస్ట్ మార్గదర్శకాల మార్పుకు ఆమోదం తెలిపారు.
చివరగా, సోషల్ మీడియాలో తిరుమల పవిత్రతను దెబ్బతీసేలా అసత్య కథనాలతో రీల్స్ చేసేవారిపై చైర్మన్ బీఆర్ నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వప్రయోజనాల కోసం భక్తుల మనోభావాలతో ఆడుకుంటే సహించేది లేదని, అటువంటి వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తుల సౌకర్యం, పారదర్శకతే తమ ప్రథమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## మరోమారు భగ్గుమన్న పుత్తడి ధరలు
### పెళ్లిళ్ల సీజన్ కావడంతో సామాన్యుల బెంబేలు



న్యూఢిల్లీ, **ఫిబ్రవరి 28ప్రజావినికిడి,**
దేశంలో బంగారం, వెండి ధరలు సామాన్యుల అంచనాలకు అందని విధంగా మారుతున్నాయి. రెండు రోజుల పాటు దాదాపు స్థిరంగా కొనసాగిన ధరలు శనివారం ఒక్కసారిగా భగ్గుమన్నాయి. దేశంలో బంగారం ధర సగటున రూ.3 వేల మేర పెరగ్గా వెండి ధర కూడా చెప్పుకోదగ్గ స్థాయిలోనే ఎగబాకింది. అసలే పెళ్లిళ్ల సీజన్ కావడంతో సామాన్యులకు ధరలు కంగారు పెట్టిస్తున్నాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, శనివారం ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర రూ.1,64,730లకు చేరుకుంది. నిన్నటి ముగింపు ధరతో పోలిస్తే ఏకంగా రూ.3,160ల మేర పెరిగింది. ఇక 22 క్యారెట్ పసిడి ధర కూడా రూ.2,900ల మేర పెరిగి రూ.1,51,000లకు చేరుకుంది. నగరంలో వెండి ధర కూడా రూ.5 వేల మేర పెరిగింది. ప్రస్తుతం కిలో వెండి రూ.3 లక్షలుగా ఉంది. చెన్నైలో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర గరిష్ఠంగా రూ.1,65,820కు చేరింది. ముంబై, కర్ణాటక, బెంగళూరు నగరాల్లో మేలిమి బంగారం ధర రూ.1,64,730గా ఉంది. ఢిల్లీలో రూ.1,64,880ల వద్ద కొనసాగుతోంది. ఇక 22 క్యారెట్ ఆర్నమెంటల్ బంగారం ధర (10 గ్రాములు) చెన్నైలో రూ.1,52,000గా, ముంబై, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో రూ.1,51,000 వద్ద కొనసాగుతోంది. నగరాల వారీగా వెండి ధరలను పరిశీలిస్తే.. చెన్నైలో కిలో వెండి ప్రస్తుతం రూ.3 లక్షలకు చేరుకుంది. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో రూ.2.95 లక్షల వద్ద కొనసాగుతోంది.

## తిరుపతి ఎస్వీ జూపార్క్‌కు అరుదైన వన్యప్రాణులు
### పరస్పర మార్పిడితో జంతువుల రాక



తిరుపతి, **ఫిబ్రవరి 28ప్రజావినికిడి,**
తిరుపతి ఎస్వీ జూపార్కుకు త్వరలో అరుదైన వన్యప్రాణులు రానున్నాయి. విశాఖ జూపార్కు, హైదరాబాదు జూపార్కు, చెన్నైలోని క్రొకోడైల్ బ్యాంకు ట్రస్టు, గుజరాత్ రాష్ట్రం జాంనగర్‌లోని గ్రీన్స్ జువాజికల్ రెస్క్యూ అండ్ రిహాబిటేషన్ సెంటర్ నుంచి మొత్తం 61 వన్యప్రాణులు తిరుపతికి రానున్నాయి. పరస్పర వన్యప్రాణి మార్పిడి విధానం ద్వారా వీటిని తెప్పించనున్నట్లు ఇక్కడి జూ అధికారులు చెప్పారు. తిరుపతినుంచి గరియల్-2, ఇండినగ్ గౌడ్-2, జపనీస్ కోయల్ -4, మస్కోవి డెక్ -4, గే పిలికాన్ -2, వైటఖ్ ఈబీస్ 2 హైదరాబాద్ లోని నెహ్రూ జులాజికల్ పార్కుకు పంపిస్తారు. అక్కడినుంచి మగ్గర్ క్రోకోడైల్స్ -4, ఇండియన్ మౌస్ డీర్-6, రింగ్ నెక్కుడ్ పీసెంట్ -2, గో÷-డలెన్ పీసెంట్-2, సిల్వర్ పీసెంట్ -1, రెడ్ జంగిల్ ఫోవల్ -2, జంధ్యాకోనూరే 2 ఇక్కడికి రానున్నాయి. మద్రాస్ క్రొకోడైల్ బ్యాంకు ట్రస్టు నుంచి మొసళ్లు-5, ఉప్పునీటి మొసళ్లు 2, ఎల్లో అనకొండ-9 ఎస్వీ జూపార్కుకు రానున్నాయి. విశాఖలోని ఇందిరాగాంధీ జువాజికల్ పార్కు నుంచి ఒక తెల్లపులి ఎస్వీ జూపార్కుకు రానుండగా ఇక్కడున్న తెల్లపులిని వారికి పంపిస్తారు. రెండు అడవికుక్కలు, ఒక తోడేలు, రెండు జింకలు, బూడిదరంగు అడవికోళ్లు రెండు విశాఖ జూకు పంపించనున్నారు. దానికి బదులుగా అక్కడి నుంచి ఒక తోడేలు, రెండు అడవికుక్కలు, రెండు అడవిపిల్లులు, రెండు నీల్‌గై, నాలుగు గ్రీన్ ఇగ్వనాలను తిరుపతి జూపార్కుకు అందజేయనున్నారు. జామ్‌నగర్‌కు తెల్లపులి ఒకటి, ఇండియన్ గౌర్ రెండు, బ్లాక్ బక్-10, సాంబార్-10, బార్కింగ్ డీర్-2, మస్క్వేడక్-2, జాగ్వర్ ఒకటి అందజేస్తారు. దీనికి బదులుగా జీబ్రాలు 4, బ్లాక్ పాంథర్ రెండు, జిరాఫీలు రెండు, జాగ్వార్లు రెండు, రెడ్ నెక్కుడు వాలాబీ నాలుగు తిరుపతి ఎస్వీ జూపార్కుకు అందజేస్తారు.

## ఎపిలో జోరుగా పెన్షన్ల పంపిణీ
### విజయనగరంలో సిఎం చంద్రబాబు హాజరు
### పాలకొల్లులో మంత్రి నిమ్మల పంపిణీ



అమరావతి, **ఫిబ్రవరి 28ప్రజావినికిడి,**ఏపీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ శరవేగంగా సాగుతోంది. మార్చి1 ఆదివారం సెలవు కావడంతో ఒకరోజు ముందుగానే అంటే శనివారం పింఛన్లను పంపిణీ చేపట్టారు. ఉదయం 11 గంటల నాటికి సుమారు 82 శాతం మేర పింఛన్లు అందజేశారు. ప్రభుత్వం 62.76 లక్షల మంది లబ్దిదారులకు రూ. 2,725 కోట్లు విడుదల చేసింది. ఇప్పటి వరకు 51.86 లక్షల మందికి పింఛన్లు పంపిణీ అయ్యాయి. స్వర్ణవార్డు, స్వర్ణగ్రామ సిబ్బంది.. లబ్దిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి నగదుగా అందజేస్తున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గం రావివలస గ్రామంలో అక్కడ లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేపట్టారు. మరోవైపు పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో మంత్రి నిమ్మల రామానాయుడు పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. వృద్ధురాలికి పింఛన్ అందజేసి ఆమె యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాలకు జగన్ మోహన్ రెడ్డి, వైసీపీ ఎమ్మెల్యేలు ముఖం చాటేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. అసెంబ్లీ నుంచి ఎస్కేప్, శాసనమండలికి వాకౌట్, రోడ్డుపై రప్పా రప్పా సంస్కృతి వైసీపీదని విమర్శించారు. 2029లో అధికారంలోకి వస్తే రాక్షసత్వం ప్రదర్శిస్తా మన్న వైసీపీ వ్యాఖ్యలను మంత్రి ఖండించారు. మానవత్వంతో పనిచేసే కూటమి ప్రభుత్వమా లేక రాక్షసత్వం గల వైసీపీనా అని ప్రజలు తేడా బేరీజు వేసుకోవాలన్నారు. జగన్.. ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకోకుండా తప్పిదాలు చేస్తున్నారని తెలిపారు. పురాణకాలంలో యజ్ఞాలను అడ్డుకున్న రాక్షసుల్లా నేడు అభివృద్ధిని, మంచి కార్యక్రమాలను అడ్డుకునే దుష్టశక్తిగా వైసీపీ తయారైందంటూ మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యలు చేశారు.

# తొలిసారి రంజీ ట్రోఫీ కైవసం చేసుకున్న జమ్ముకశ్మీర్



**• 67 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ట్రోఫీ కైవసం**

జమ్మూ కశ్మీర్ రంజీ టీమ్ చరిత్ర సృష్టించింది. 67 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత తొలి రంజీ ట్రోఫీని కైవసం చేసుకుంది. శనివారం కర్ణాటకతో ఫైనల్ మ్యాచ్ డ్రాగా ముగియడంతో తొలి ఇన్నింగ్స్‌లో ఆధిక్యం సాధించిన జమ్మూ కశ్మీర్‌ను విజేతగా ప్రకటించారు. 1959-1960లో రంజీ ట్రోఫీలో అరంగేట్రం చేసిన జమ్మూ కశ్మీర్.. తన 67 ఏళ్ల దేశవాళీ చరిత్రలో రంజీ ట్రోఫీ ఫైనల్ చేరడం.. గెలవడం ఇదేతొలిసారి. ఈ చరిత్రాత్మక క్షణాల్ని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ప్రత్యక్షంగా వీక్షించారు. జమ్మూ కశ్మీర్ క్రికెట్ మాజీ డైరెక్టర్, బీసీసీఐ ప్రెసిడెంట్ మిథున్ మన్హాస్ ఈ మ్యాచ్‌ను తొలి రోజు నుంచే దగ్గరుండి చూశాడు. 2025-26 సీజన్‌లో తొలి మ్యాచ్ నుంచి బ్యాటింగ్, బౌలింగ్‌లో అద్భుత ప్రదర్శన కనబర్చిన జమ్మూ కశ్మీర్.. ఫైనల్లోనూ కర్ణాటకను మట్టికరిపించింది. కర్ణాటకలోని హుబ్లి వేదికగా జరిగిన ఈ ఫైనల్ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన జమ్మూ కశ్మీర్ 584 పరుగులు భారీ స్కోర్ చేసింది. శుభమ్ పుండిర్(121) సెంచరీతో రాణించగా.. యవెర్ హసన్(88), కెప్టెన్ పరాస్ డొగ్రా(70), అబ్దుల్ సమద్(61), వధావన్(70), సాహిల్ లోత్రా(72) హాఫ్ సెంచరీలతో రాణించారు. కర్ణాటక బౌలర్లలో ప్రసిధ్ కృష్ణ(5/99) ఐదు వికెట్లతో సత్తా చాటాడు.అనంతరం కర్ణాటక 93.3 ఓవర్లలో 293 పరుగులకు ఆలౌటైంది. మయాంక్ అగర్వాల్(266 బంతుల్లో 21 ఫోర్లతో 160) ఒంటరి పోరాటం చేయగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. ఆకీబ్ నబీ(5/54) ఐదు వికెట్లు తీయగా.. సునీల్ కుమార్(2/51), యుధ్వీర్ సింగ్(2/55) రెండేసి వికెట్లు పడగొట్టారు. అనంతరం జమ్మూ కశ్మీర్ రెండో ఇన్నింగ్స్‌లో 342/4 స్కోర్ వద్ద డిక్లేర్ ఇవ్వడంతో ఫలితం తేలే అవకాశం లేకపోవడంతో కర్ణాటక కెప్టెన్ డ్రాకు అంగీకరించాడు. దాంతో టోర్నీ రూల్స్ ప్రకారం తొలి ఇన్నింగ్స్‌లో 291 పరుగుల ఆధిక్యాన్ని సొంతం చేసుకున్న జమ్మూ కశ్మీర్‌ను విజేతగా ప్రకటించారు. బారుముల్ల ఎక్స్‌ప్రెస్ ఆకిబ్ నబీ 60 వికెట్లతో జమ్మూ కశ్మీర్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. 10 మ్యాచ్‌ల్లో 12.56 సగటుతో అతను ఈ ఫీట్ సాధించాడు. బ్యాటింగ్‌లో 245 పరుగులు చేసిన ఆకిబ్ నబీకి ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డు దక్కింది. రంజీ ట్రోఫీ 2025-26లో విజేతగా నిలిచిన జమ్మూ కశ్మీర్‌కు బీసీసీఐ తరఫున 5 కోట్ల రూ.ల ప్రైజ్ మనీ అందనుంది. రన్నరప్ జట్టుకు కూడా 3 కోట్ల రూపాయల నజరానా దక్కనుంది.



# డూ ఆర్ డై మ్యాచ్‌కు సిద్ధమైన టీమిండియా

**• వెస్టిండీస్‌తో టీమిండియా అమీతుమీ సిద్ధం**

**• నేడు కోల్‌కతా వేదికగా వెస్టిండీస్‌తో మ్యాచ్**

**• గెలుపే ప్రధాన లక్ష్యంగా బరిలోకి ఇరు జట్లు**

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో టీమిండియా డూ ఆర్ డై మ్యాచ్‌కు సిద్ధమైంది. తమ ఆఖరి సూపర్-8 పోరులో భాగంగా నేటి(ఆదివారం) రాత్రి కోల్‌కతా వేదికగా జరిగే మ్యాచ్‌లో వెస్టిండీస్‌తో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. ఇరు జట్లకు ఈ మ్యాచ్ క్వార్టర్ ఫైనల్ లాంటిది. ఇందులో గెలిచిన జట్టు సెమీస్ చేరనుండగా.. ఓడిన జట్టు టోర్నీ నుంచి నిష్క్రమించనుంది. దాంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇరు జట్లు గెలుపే లక్ష్యంగా సిద్ధమవుతున్నాయి.గత టీ20 ప్రపంచకప్ 2024 తర్వాత ఇరు జట్లు ఒక్కసారి కూడా తలపడలేదు. ద్వైపాక్షిక టీ20 సిరీస్‌లో టీమిండియాను చివరిసారిగా ఓడించిన ఏకైక జట్టు కూడా వెస్టిండీస్. 2023 ఆగస్టులో భారత్‌పై విండీస్ టీ20 సిరీస్ గెలిచింది. అనంతరం భారత్ ఒక్క సిరీస్ కూడా కోల్పోలేదు. గత మూడేళ్లుగా ఇరు జట్లలో చాలా మార్పులు జరిగాయి. భారత్ బలం రెట్టింపు అవ్వగా.. వెస్టిండీస్ కూడా పటిష్టంగా మారింది. ఈ మెగా టోర్నీలో అత్యధిక సిక్స్‌లు కొట్టిన జట్టుగా వెస్టిండీస్ ఉంటే.. ఆ జట్టు కంటే 3 సిక్స్‌ల తక్కువతో రెండో స్థానంలో టీమిండియా ఉంది.అయితే బలబలాల పరంగా టీమిండియానే హాట్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. విండీస్ కంటే భారత బౌలింగ్ విభాగం బలంగా ఉంది. మిస్టరీ స్పిన్‌తో పాటు వరల్డ్ క్లాస్ పేస్ బౌలర్లు ఉన్నారు. అయితే తమదైన రోజున విండీస్ ఆపడం ఎంత పెద్ద జట్టుకైనా కష్టం.ఈ కీలక పోరుకు టీమిండియా ఎలాంటి మార్పులు లేకుండా బరిలోకి దిగే అవకాశం ఉంది. ప్రత్యర్థి జట్ల ఆఫ్ స్పిన్ మంత్రానికి చెక్ పెట్టేందుకు సంజూ శాంసన్ బరిలోకి దించుతూ టీమిండియా మేనేజ్‌మెంట్ రచించిన వ్యూహం ఫలించింది.



# గవాస్కర్ వరల్డ్ కప్ ఫేవరెట్ల లిస్టులో కనిపించని భారత్

టీ20 వరల్డ్ కప్ 2026 క్లైమాక్స్‌కు చేరుతున్న కొద్దీ అంచనాలు పెరిగిపోతున్నాయి. ఈ క్రమంలో భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు క్రీడా వర్గాల్లో పెను సంచలనం రేపుతున్నాయి. ఈసారి కప్పు గెలిచే ఫేవరెట్ జట్ల జాబితా నుంచి ఆయన టీమిండియాను పూర్తిగా పక్కన పెట్టేశారు. భారత్ సెమీఫైనల్ రేసులో ఉన్నప్పటికీ, టైటిల్ నెగ్గే సత్తా మాత్రం ప్రస్తుతానికి ఇంగ్లాండ్, సౌతాఫ్రికా జట్లకే ఉందని గవాస్కర్ కుండబద్దలు కొట్టారు. సొంత గడ్డపై జరుగుతున్న టోర్నీలో భారత్‌కు మద్దతు ఇవ్వకుండా, గవాస్కర్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుత సూపర్ 8 పరిస్థితులను గమనిస్తే.. భారత్, వెస్టిండీస్ జట్లు సెమీస్ బెర్త్ కోసం హోరాహోరీగా పోరాడుతున్నాయి. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరగబోయే భారత్-వెస్టిండీస్ మ్యాచ్ సెమీస్ దిశగా అత్యంత కీలకం కానుంది. అయితే గవాస్కర్ మాత్రం సౌతాఫ్రికా, ఇంగ్లాండ్ జట్ల బౌలింగ్, బ్యాటింగ్ డెప్త్ చూసి ముగ్ధులయ్యారు. ముఖ్యంగా సౌతాఫ్రికా ఈ టోర్నీలో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా అజేయంగా దూసుకుపోతోంది. గ్రూప్ దశలో కెనడా, ఆఫ్ఘనిస్థాన్, న్యూజిలాండ్ వంటి జట్లను ఓడించి, సూపర్ 8లో భారత్, వెస్టిండీస్‌లపై కూడా విజయం సాధించి సెమీస్‌లో పాగా వేసింది. ఇక ఇంగ్లాండ్ జట్టుపై గవాస్కర్ ప్రశంసలు కురిపిస్తూ.. ఆ జట్టులో స్పిన్, పేస్ బౌలింగ్ విభాగం చాలా పటిష్టంగా ఉందని అభిప్రాయపడ్డారు.



# అక్షర్ పటేల్, అర్ష్‌దీప్‌లపై నెటిజన్ల ఆగ్రహం

టీమిండియా స్టార్ క్రికెటర్ రింకూ సింగ్ ఇంట్లో తీవ్ర విషాదం నెలకొన్న వేళ, సహచర ఆటగాళ్ల ప్రవర్తన ఇప్పుడు సోషల్ మీడియాలో పెను దుమారం రేపుతోంది. లివర్ క్యాన్సర్‌తో పోరాడుతూ రింకూ తండ్రి ఖాన్‌చంద్ సింగ్ శుక్రవారం (ఫిబ్రవరి 27) కన్నుమూశారు. తండ్రి మరణ వార్త విన్న వెంటనే రింకూ సింగ్ చెన్నైలో ఉన్న జట్టును విడిచిపెట్టి, తన స్వగ్రామమైన అలీగఢ్‌కు చేరుకుని అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఒకవైపు రింకూ పుట్టెడు దుఃఖంలో ఉంటే, మరోవైపు భారత జట్టులోని కీలక ఆటగాళ్లైన అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్‌లు విమానంలో సరదాగా జోకులు వేసుకుంటూ రీల్స్ చేయడం అభిమానులకు తీవ్ర ఆగ్రహాన్ని కలిగిస్తోంది.వివరాల్లోకి వెళ్తే.. చెన్నైలో జింబాబ్వేతో మ్యాచ్ ముగించుకున్న భారత జట్టు, తదుపరి మ్యాచ్ కోసం కోల్‌కతాకు విమానంలో బయలుదేరింది. ఈ ప్రయాణంలో అక్షర్ పటేల్ తన స్నాప్‌చాట్ ఖాతాలో ఒక వీడియోను పోస్ట్ చేశాడు.



# ఉత్కంఠ పోరులో ఇంగ్లాండ్ విజయం

**• సూపర్ 8లో ఇంగ్లాండ్ హ్యాట్రిక్ నమోదు • 4 వికెట్ల తేడాతో న్యూజిలాండ్ పై విజయం • కివీస్ సెమీఫైనల్ అవకాశాలు సంక్లిష్టం**

సూపర్ 8లో ఇంగ్లాండ్ హ్యాట్రిక్ నమోదు చేసింది. తాజాగా న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 4 వికెట్ల తేడాతో నెగ్గింది. దీంతో గ్రూప్ 2లో సెమీస్ రేసు ఇంకా ఆసక్తికరంగా మారింది. కివీస్ నిర్దేశించిన 160 పరుగుల టార్గెట్‌ను ఇంగ్లాండ్ 6 వికెట్లు కోల్పోయి 19.3 ఓవర్లో ఛేదించింది. టామ్ బంటన్ (33 పరుగులు) రాణించాడు. విల్ జాక్స్ (32 పరుగులు), రెహాన్ అహ్మద్ (19 పరుగులు, 7 బంతుల్లో) చివర్లో మెరుపులు మెరిపించడంతో ఉత్కంఠ పోరులో ఇంగ్లిష్ జట్టు విజయం సాధించింది. కివీస్ బౌలర్లలో రచిన్ 3, మ్యాట్ హెన్రీ, లాకీ ఫెర్గ్యూసన్, గ్లెన్ ఫిలిప్స్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు. తాజా ఓటమితో కివీస్ సెమీఫైనల్ అవకాశాలు అత్యంత సంక్లిష్టం అయ్యాయి. సూపర్ 8లో ఒక్కో విజయం, ఓటమి (మరో మ్యాచ్ రద్దు)తో న్యూజిలాండ్ మూడు పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. మరోవైపు ఈ మ్యాచ్ ఫలితంతో పాకిస్థాన్ సంతోషంగా ఉంది. కివీస్ ఓడడంతో పాక్ సెమీస్ రేస్‌లో ఉంది. రేపు శ్రీలంకతో జరగనున్న మ్యాచ్‌లో పాక్ భారీ తేడాతో నెగ్గితే సెమీస్‌కు అర్హత సాధిస్తుంది. ప్రస్తుతం కివీస్ రన్‌రేట్ ం1.390 (3 పాయింట్లు)తో ఉండగా, పాకిస్థాన్ -0.461 (1 పాయింట్) మూడో ప్లేస్‌లో ఉంది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన కివీస్ 20 ఓవర్లలో 159 పరుగులు చేసింది. గ్లెన్ ఫిలిప్స్ (39 పరుగులు), టిమ్ (35 పరుగులు) రాణించారు. ఇంగ్లాండ్ బౌలర్లలో ఆదిల్ రషీద్, విల్ జాక్స్, రెహాన్ అహ్మద్ తలో 2, లియామ్ డాసన్ 1 వికెట్ దక్కించుకున్నారు. తొలుత బౌలింగ్ అనంతరం బ్యాటింగ్‌లో అదరగొట్టిన విల్ జాక్స్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ప్రస్తుత టోర్నీలోనే ఈ అవార్డును విల్ జాక్స్ మూడుసార్లు అందుకోవడం విశేషం. దీంతో సింగిల్ టీ20 వరల్డ్‌కప్ ఎడిషన్‌లో అత్యధికసార్లు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కించుకున్న రెండో క్రికెటర్‌గా సికందర్ రజాతో సమానంగా నిలిచాడు. ఈ జాబితాలో ఆస్ట్రేలియా మాజీ ఆల్‌రౌడండర్ షేన్ వాట్సన్ టాప్‌లో ఉన్నాడు. అతడు 2012 టీ20 ప్రపంచకప్ ఎడిషన్‌లో 4 సార్లు ఈ అవార్డు అందుకున్నాడు. ఈసారి ఆయా జట్లు గతంలోకంటే భిన్నంగా ఆలోచిస్తున్నాయి. ఈ క్రమంలోనే స్పిన్నర్లతో అత్యధిక ఓవర్లు బౌలింగ్ చేయిస్తున్నాయి. ఈ మ్యాచ్‌లోనూ ఇరుజట్లు ఎక్కువగా స్పిన్ బలాన్నే ప్రదర్శించాయి. ఓవరాల్‌గా 40 ఓవర్ల మ్యాచ్ (రెండు జట్ల బ్యాటింగ్ కలిపి)లో స్పిన్నర్లే మొత్తం 31 ఓవర్లు బౌలింగ్ చేయడం విశేషం. దీంతో టీ20 వరల్డ్‌కప్‌లో ఎక్కువ ఓవర్లు స్పిన్నర్లే బౌలింగ్ చేసిన మ్యాచ్‌గా భారత్- పాక్ మ్యాచ్‌తో సమంగా నిలిచింది.

# జట్టులో చేరనున్న రింకు సింగ్



టీమ్‌ఇండియా యంగ్ క్రికెటర్ రింకు సింగ్ జట్టుతో చేరనున్నట్లు తెలుస్తోంది. అనారోగ్యంతో శుక్రవారం తన తండ్రి మరణించారు. దీంతో రింకు తన సొంత ఊరికి వెళ్లాడు. అయితే రింకు మళ్లీ జట్టుతో చేరనున్నట్లు బీసీసీఐ వర్గాలు జాతీయా మీడియాతో వెల్లడించాయి. దీంతో తండ్రి చనిపోయిన మరుసటి రోజే దేశం కోసం ఆడేందుకు సిద్ధమైన రింకుపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇలాంటి సందర్భంలో ఆయన కుటుంబానికి ధైర్యం ఇవ్వాలంటూ దేవుడిని ప్రార్థిస్తున్నారు. కాగా, ఇటీవల అనారోగ్యానికి గురైన రింకు తండ్రి ఖాన్‌చంద్ సింగ్ ఆసుపత్రిలో జాయిన్ అయ్యారు. దీంతో రింకు రీసెంట్‌గా అత్యవసర పరిస్థితుల్లో జట్టును వీడాడు. అయితే బుధవారం సాయంత్రానికి భారత్ శిబిరంలో చేరాడు. కానీ జింబాబ్వే మ్యాచ్‌లో బరిలో దిగే ఛాన్స్ రాలేదు. అయితే శుక్రవారం తెల్లవారుజామున నొయిడాలోని ఓ ఆస్పత్రిలో ఖాన్‌చంద్ తుది శ్వాస విడిచారు. ఇవాళ మధ్యాహ్నం అంత్యక్రియలు కూడా పూర్తయ్యాయి. ఇక ఆదివారం భారత్ కీలక మ్యాచ్ ఆడనుంది. ఈ వరల్డ్‌కప్‌లో సెమీస్ చేరాలంటే వెస్టిండీస్‌తో మ్యాచ్‌లో తప్పక నెగ్గాల్సిందే. ఇలాంటి పరిస్థితుల్లో రింకు జట్టులోకి వస్తున్నాడు. అతడికి తుది జట్టులోనూ చోటు దక్కే ఛాన్స్ ఉంది. కోల్‌కతా ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. కొంతకాలంగా ఖాన్‌చంద్ అడ్వాన్స్‌డ్ స్టేజ్ లివర్ క్యాన్సర్‌తో పోరాడుతున్నారు. ఇటీవల ఆరోగ్యం మరింత క్షీణించడంతో ఆసుపత్రిలో జాయిన్ చేశారు. గత నాలుగు రోజులుగా వెంటిలేటర్‌పై ఉన్న ఆయన శుక్రవారం ఉదయం కన్నుమూశారు. రింకు తండ్రి ఖాన్‌చంద్ సింగ్ గ్యాస్ ఏజెన్సీలో డెలివరీ కార్మికుడిగా పనిచేశారు. కొడుకు క్రికెట్‌లోకి వచ్చిన తర్వాత కూడా కొంతకాలం అదే ప్రొఫెషన్‌లో కొనసాగారు. సింపుల్‌గా ఉండేవారు. దీనికి సంబంధించిన వీడియోలు అప్పట్లో సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే రింకు క్రికెటర్ అయ్యాక సిలిండర్ డెలివరీ ఉద్యోగం మానేయాలని తన తండ్రిని పలుమార్లు కోరాడట. కానీ, దానికి ఆయన అంగీకరించలేదు.




# రణబాలి నుంచి ఎందయ్యా సామీ సాంగ్ విడుదల

టాలీవుడ్ కొత్త జంట రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందనలకి స్పెషల్ సర్‌ప్రైజ్‌ని ఇచ్చారు రణబాలి మేకర్స్. వీరిద్దరూ జంటగా రాహుల్ సంకృత్యన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'రణబాలి'. ఈ సినిమాలో విజయ్ 'రణబాలి'గా, రష్మిక 'జయమ్మ'గా నటిస్తున్నారు. ఇటీవల వివాహబంధంలోకి అడుగుపెట్టిన వీరికి చిత్రబృందం స్పెషల్ సర్‌ప్రైజ్‌ని ఇస్తూ.. చిత్రంలోని రొమాంటిక్ మెలోడీ 'ఎందయ్య సామి' పాటను విడుదల చేశారు. ప్రముఖ సంగీత ద్వయం అజయ్-అతుల్ అందించిన ఈ పాట వినగానే ఆకట్టుకునేలా ఉంది. తెలుగులో 'ఎందయ్య సామి', తమిళంలో 'ఎదయ్యా సామి', హిందీలో 'ఓ మేరే సాజన్' అంటూ ఐదు భాషల్లో ఈ పాటను విడుదల చేశారు. పాటలో విజయ్, రష్మికల మధ్య కెమిస్ట్రీ మునుపటి 'గీత గోవిందం' రోజులను గుర్తు చేస్తోందని అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుంది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 11న ప్రపంచవ్యాప్తంగా భారీగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. హాలీవుడ్ నటుడు ఆర్నాల్డ్ వోస్లూ (మమ్మీ ఫేమ్) కూడా ఈ చిత్రంలో ఒక కీలక పాత్రలో నటిస్తుండటం విశేషం.

-----------



# హుషారు పిట్టలు నుంచి మంగళస్నానం పాట విడుదల

అన్ను మరియు వాసవి గణషన్ జంటగా నటిస్తున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'హుషారు పిట్టలు'. పద్మ అమ్మ, బీవీజీ స్టూడియోస్ సమర్పణలో రుద్ర క్రాంతి పిక్చర్స్ పతాకంపై వెంకట్ యాదవ్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి బిక్షు దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థలు ఏషియన్ సురేష్ ఫిల్మ్స్ విడుదల చేస్తుండటంతో ట్రేడ్ వర్గాల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల విడుదలైన టీజర్‌కు భారీ స్పందన రాగా, తాజాగా ఈ చిత్రం నుంచి 'మంగళస్నానం' అనే హార్ట్ టచింగ్ ఎమోషనల్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. పాట ఒక తండ్రి తన కూతురిని ఎంత అల్లారుముద్దుగా పెంచుకుంటారో, ఆమెపై ఎంతటి ప్రాణాన్ని పెట్టుకుంటారో అద్భుతంగా ఆవిష్కరించింది. తండ్రీకూతుళ్ల మధ్య ఉండే విడదీయలేని అనుబంధానికి ఈ గీతం అద్దం పడుతోంది. ఎస్.ఎస్. చిరంజన్ హృద్యమైన సాహిత్యం అందించగా, యోగి సురేష్ మరియు విహా తమ గాత్రంతో ప్రాణం పోశారు. చరణ్ అర్జున్ అందించిన సంగీతం ఈ పాటకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. పాట విడుదల సందర్భంగా దర్శకుడు బిక్షు మాట్లాడుతూ.. 'తండ్రీకూతుళ్ల మధ్య ఉండే స్వచ్ఛమైన ప్రేమను ఈ పాటలో చూపించాం. ఈ సినిమా కేవలం యువతకే కాదు, తల్లిదండ్రులు కూడా చూడాల్సిన ఒక చక్కని కుటుంబ కథా చిత్రం.

# స్పిరిట్ నుంచి వివేక్ ఒబెరాయ్ లుక్ విడుదల

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న హై రేంజ్ యాక్షన్ థ్రిల్లర్ 'స్పిరిట్'పై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. తాజాగా చిత్రబృందం విడుదల చేసిన విలన్ ఫస్ట్ లుక్ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ ఈ చిత్రంలో ప్రతినాయకుడిగా నటిస్తున్న సంగతి తెలిసిందే. 'వన్ బ్యాడ్ హ్యాబిట్ ఇన్ స్పిరిట్ మోడ్' అనే ట్యాగ్‌తో విడుదల చేసిన పోస్టర్‌లో వివేక్ ఓబెరాయ్ నోట్లో సిగార్‌తో పవర్‌ఫుల్ యాక్షన్ లుక్‌లో కనిపించారు. పోస్టర్‌ను బట్టి ఆయన ఓ డాన్ పాత్రలో కనిపించనున్నట్లు అర్థమవుతోంది. అయితే అదే పోస్టర్‌లో వివేక్ పక్కన కనిపించిన యువతి ఎవరు? అనే చర్చ సోషల్ మీడియాలో మొదలైంది. ఆమె పేరు ఐశ్వర్య దేశాయ్. యూనివర్సిటీ ఆఫ్ మేరీల్యాండ్ నుంచి మార్కెటింగ్‌లో డిగ్రీ పూర్తి చేసిన ఇండో-అమెరికన్ నటి. బాలీవుడ్ చిత్రం 'గల్లీ బాయ్'లో నటించిన ఆమె, 'ర్యాట్ ఇన్ ద కిచెన్' అనే షార్ట్ ఫిల్మ్‌తో మంచి గుర్తింపు పొందారు. ఆ చిత్రానికి ఉత్తమ సహాయ నటిగా అవార్డు కూడా అందుకున్నారు. ఇప్పుడు 'స్పిరిట్' చిత్రంతో తెలుగు తెరకు పరిచయం అవుతున్నారు. పోస్టర్‌లో వివేక్‌తో కలిసి కనిపించడం వల్ల సినిమాలో ఆమెకు కీలక పాత్ర ఉన్నట్టు సినీ వర్గాలు చెబుతున్నాయి. ఒక్క పోస్టర్‌తోనే ఆమెకు మంచి క్రేజ్ వచ్చింది. ఈ చిత్రంలో ప్రభాస్ సరసన త్రిప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, లుక్స్ ప్రేక్షకుల్లో గూస్‌బంప్స్ తెప్పించాయి.




# మార్చి 6న మృత్యుంజయ




టాలీవుడ్ వెర్సటైల్ యాక్టర్ శ్రీవిష్ణు, రెబా మోనికా జాన్ జంటగా నటిస్తున్న ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్ 'మృత్యుంజయ' ట్రైలర్ తాజాగా విడుదలై ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచుతోంది. 'మ్యాన్ ఆఫ్ మాసెస్' జూనియర్ ఎన్టీఆర్ ఈ చిత్ర ట్రైలర్‌ను డిజిటల్ ప్లాట్‌ఫామ్ వేదికగా విడుదల చేసి చిత్ర యూనిట్‌కు ఆల్ ది బెస్ట్ చెప్పారు. సుకుమార్ శిష్యుడు శ్రీ హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో శ్రీవిష్ణు క్రైమ్ బ్యూరోలో ఉద్యోగం సంపాదించలేకపోయినా, తన టాలెంట్‌తో ఒక సంక్లిష్టమైన మిస్టరీని ఛేదించే ఇన్వెస్టిగేటివ్ ఆఫీసర్‌గా పవర్‌ఫుల్ పాత్రలో కనిపించబోతున్నాడు. 'సామజవరగమన' వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత శ్రీవిష్ణు, రెబా మోనికా జాన్ కాంబినేషన్లో వస్తున్న రెండో సినిమా కావడంతో దీనిపై మంచి క్రేజ్ నెలకొంది. కాళ భైరవ సంగీతం, లెజెండరీ ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్ పనితనం ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఇప్పటికే 'విష్ణు విన్యాసం' సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న శ్రీవిష్ణు, వారం రోజుల వ్యవధిలోనే మార్చి 6న 'మృత్యుంజయ'తో మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. సందీప్ గుణ్ణం, వినయ్ చిలకపాటి నిర్మించిన ఈ చిత్రం సస్పెన్స్ థ్రిల్లర్ ప్రియులకు సరికొత్త అనుభూతిని ఇస్తుందని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది

# వెంకటప్ప నాయుడుగా మోహన్ బాబు



కలెక్షన్ కింగ్ డాక్టర్ మోహన్ బాబు మరోసారి వెండితెరపై తన గంభీరమైన నటనతో అలరించబోతున్నారు. అజయ్ భూపతి దర్శకత్వంలో 'శ్రీనివాస మంగపురం' అనే క్రేజీ ప్రాజెక్ట్ రూపొందుతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో మోహన్ బాబు పోషిస్తున్న 'వెంకటప్పయ్య నాయుడు' పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్రబృందం నేడు విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో మోహన్ బాబు లుక్ ఎంతో పవర్ ఫుల్ గా, రాజసంతో ఉట్టిపడుతోంది. గర్వం, ధైర్యం కలగలిసిన ఒక గంభీరమైన పాత్రలో ఆయన కనిపించబోతున్నారని చిత్ర యూనిట్ పేర్కొంది. 'మహాసముద్రం', 'మంగళవారం' వంటి సినిమాలతో తనకంటూ ఒక ప్రత్యేక శైలిని ఏర్పరచుకున్న దర్శకుడు అజయ్ భూపతి, మోహన్ బాబును ఒక సరికొత్త కోణంలో చూపించబోతున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంతో సూపర్ స్టార్ కృష్ణ మనవడు, రమేష్ బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని వెండితెరకి పరిచయం కాబోతుండగా.. బాలీవుడ్ నటి రవీనా టాండన్ కుమార్తె రాశా థడాని హీరోయిన్‌గా నటిస్తుంది. ప్రముఖ నిర్మాతలు అశ్వినీదత్, జెమిని కిరణ్ ఈ చిత్ర నిర్మాణంలో పాలుపంచుకుంటున్నారు. జి.వి. ప్రకాష్ కుమార్ ఈ సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నాడు.

-----------

# శ్రీవారి సన్నిధిలో అడివి శేష్, మృణాల్ ఠాకూర్.. కొత్త సినిమా కోసం పూజలు

యంగ్ హీరో అడివి శేష్, నటి మృణాల్ ఠాకూర్ జంటగా నటిస్తున్న పాన్-ఇండియా చిత్రం 'డకాయిట్'. ఈ సినిమా ప్రమోషన్లను చిత్రబృందం ఆధ్యాత్మికంగా ప్రారంభించింది. ఇందులో భాగంగా అడివి శేష్, మృణాల్ ఠాకూర్ శనివారం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సంప్రదాయ వస్త్రధారణలో ఆలయానికి వచ్చిన ఈ జంట, తమ సినిమా విజయవంతం కావాలని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా అడివి శేష్ మాట్లాడుతూ... "ప్రతి సినిమా ఒక నమ్మకంతో చేసే ప్రయత్నమే. ఏళ్ల తరబడి కష్టపడి ఒక సినిమాను ప్రేక్షకుల చేతిలో పెడతాం. తిరుపతిలో ఈ ప్రయాణాన్ని ప్రారంభించడం సరైనదిగా అనిపించింది. ప్రమోషన్ల హడావుడిలోకి అడుగుపెట్టే ముందు కృతజ్ఞతతో ఆశీస్సులు తీసుకోవడం మాకు ముఖ్యం" అని తెలిపారు. అంతకుముందు తన మరో సినిమా విడుదల సందర్భంగా వరంగల్‌లోని భద్రకాళి అమ్మవారిని కూడా శేష్ దర్శించుకున్నారు.

ఇటీవలే 'డకాయిట్' చిత్రం నుంచి 'రూబరూ' అనే రొమాంటిక్ పాటను విడుదల చేశారు. ఈ పాట గురించి శేష్ మాట్లాడుతూ... "సినిమాలోని భావోద్వేగాలను, పాత్రల మధ్య ఉన్న సున్నితమైన సంబంధాన్ని 'రూబరూ' పాట ఆవిష్కరిస్తుంది. అందుకే ఈ పాటతో ప్రమోషన్లు ప్రారంభించాం. ఈ చిత్రాన్ని ఏప్రిల్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని వివరించారు.

'డకాయిట్' చిత్రానికి షానియేల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు అనురాగ్ కశ్యప్ కీలకమైన ప్రతినాయకుడి పాత్రలో నటిస్తుండగా, ప్రకాశ్ రాజ్, సునీల్, అతుల్ కులకర్ణి, జైన్ మేరీ ఖాన్, కామాక్షి భాస్కర్ల ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. తనను మోసం చేసిన మాజీ ప్రియురాలిపై ప్రతీకారం తీర్చుకోవాలనుకునే ఒక ఖైదీ కథే ఈ చిత్రం. ప్రేమ, ద్రోహం, పగ వంటి అంశాలతో ఈ సినిమా ఎమోషనల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోంది. తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో చిత్రీకరించిన ఈ చిత్రానికి అడివి శేష్, షానియేల్ డియో కలిసి కథ, స్క్రీన్‌ప్లే అందించారు. ప్రస్తుతం పోస్ట్-ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ సినిమా, త్వరలో పాన్-ఇండియా స్థాయిలో గ్రాండ్‌గా విడుదల కానుంది.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613